UNIVERSAL LIBRARY
OU_204266
UNIVERSAL LIBRARY

# తిలోత్తమ - పాపయ్య శర్మ.

గ్రంథకర్త్రి:
పులవర్తి కమలావతి దేవి.

ప్రథమ ముద్రణము—౨౦౦౦ ప్రతులు.

నమ్మాళ్వార్స్

౨౧, స్ట్రింగర్ ముత్యామొదలి వీధి,
పోస్టుబాక్సు నెం ౨౫౧, మద్రాసు.

సర్వస్వామ్య సంకలితము] ౧౯౩౭ [వెల ఆరు అణాలు.

కులజుల యాదవాంగనల గొప్ప
గుణంబుల మెచ్చి లోకనిం
దలపరి హారవర్తన నానారతముఁ
జరియించుచుఁ సతీ
తిలకము సత్యభామ తమి దీర్చిన
తాండవ కృష్ణమూర్తి కం
జలి ఘటియించి యీ కృతి నొ
సంగెడి దానభవాబ్ధి దాటఁగ

కాలమతి విచిత్రమైనది. అదెప్పుడు నొక్కరీతిగ నుండదు. అదియొక చక్రమువంటిది. క్రిందు మీదగును, మీదు క్రిందగును. బండ్లోడలగును. ఓడలు బండ్లగును,

ప్రతిరాజ్యమునకుఁ గొంతకాల ముచ్ఛ్రదశయు గొంతకాలమునకు క్షీణదశయు వచ్చుట సహజము. ఉత్తర హిందూదేశము నంతయు నేకచ్ఛత్రముగ బరిపాలించిన చంద్రగుప్తుని రాజ్యమేమయ్యె? జాతివిలాపుల దనమతస్థాపనముఁ జేయనడుకట్టిన అశోకచక్రవర్తి రాజ్యమేమయ్యె! దక్షిణహిందూస్థానమున పేర్వడసిన విజయనగర సామ్రాజ్యముఁ జివరకేమయ్యె? ఎంతపేరుఁ గాంచిన మహాసామ్రాజ్యమైనను ఎప్పటికైన క్షీణింపకఁ దప్పదు.

గోలకొండ రాజ్యమొకప్పు డత్యున్నత స్థితియందుండెను. గోలకొండదుర్గము నేటి హైదరాబాదు నగరమున కారుమైళ్ల దూరమున గలదు.

ఆనాడు గోలకొండయందనేక సుందరోద్యాన వనములు గలవు. గోలకొండ దుర్గమున కనతిదూరమున నొక యుద్యానవనములో నొకవిశాల భవనము గలదు, ఆభవనము మిక్కిలి రమణీయమని జెప్పనొప్పును, ఆమేటిమేడకుఁ జుట్టునున్న పూఁదోట సొబగు పొగడ నలవిగాదు,

చిగురుంజొంపముఁ బుట్టముగట్టి నిలువెల్లఁ బూవొడప్పులు గయిసేసి యామని సంగడీడి రాకకు నెదురుసూచుచు నెలమావి గున్న జవరాండ్రొకదండ బొలుపుమీఱ, కొంబుప్పొం జెంబుల మంచినీరునించి మల్లియ మగువ లొకయోర పేచియుండ, కైదండ

యిడి తోడ్కొనిరాఁ బోన్న నవలోకదిక్కున గ్రిక్కిఱిసియొప్పు ఎండవడివలని దప్పికను బాప నవకంపు మొగ్గగిండుల నీరుగొని పన్నీరువన్నెలాడు లోకవలన బలసియుండ, పప్పుదీనియ దండలు గానుకయిడ, సన్నజాజి యన్నులుగాచియుండ,ఁ జూడఁజూడ వేడుకగా నుండును,

అప్పుడప్పుడే యరుణకిరణు డపరాంబుధిఁ గ్రుంకుచుండెను. ఆసమయమున భవనోపరిభాగమున చక్రధరు డొకానొకయువతితో గూరుచుండి యుండెను. చక్రధరుడు విచారాక్రాంతుడై యుండెను. ఆయువతి గొంతసేపూరకుండి చివరకు "నేడేలనో మీవదనముఁ జిన్నవోయియున్నది!" అని ప్రశ్నించెను.

చక్రవర్తి

గోలకొండ సామ్రాజ్యలక్ష్మి త్వరలో నస్తమించు సూచనలు దోచుచున్నవి.

యువతి

తానీషారాజ్యము రామరాజ్యము చందమున నున్నయదిగదా? ఎవరాయనమీద పగబూనినారు.

చక్రవర్తి

ఔరంగజేబు.

యువతి

మీబోటి సేనాపతులును, ఏకినాథమదనపంత్ వంటి మంత్రివర్యులును, అశేషసేనా సమూహముండ ఔరంగజేబు యెత్తివచ్చినను భయములేదు.

చక్రవర్తి

కాలమాసన్నమైనయప్పుడు ఎటువంటివారికైన వినాశముఁ బ్రాప్తించును, పదునెనిమిది యక్షోహిణుల సైన్యంబును గజగజలాడించిన పార్థుడు తుదకు కాలమాసన్నమైనప్పుడు కిరాతుల నేమిసేయజాలెను?

యువతి

అది నిశ్చయమే! కాని యీనాడు నూతనముగఁ దోఁచిన యనిష్టము లేమైనగలవా?

చక్రవర్తి

వెఱ్ఱిదానా, ఔరంగజేబు పాదుషా యీరాజ్యముమీద కన్నువేసి యున్నాడు. ఎట్టులనయినఁ బొట్టనుబెట్టుకొనక మానడు.

యువతి

(మందహాసముజేయుచు) ప్రచండపరాక్రమ శౌర్యానలమునకు ఔరంగజేబు సేనలు భస్మపుంజములుగావా?

చక్రవర్తి

కావచ్చును, కాని కాలమెట్లుండునోకదా!

ఈసంభాషణ పూర్తిగాకపూర్వమే యాకస్మికముగ నాకసమంతయు దట్టముగ మేఘావృతమయ్యెను. అంతనాయువతి చక్రవర్తి నెంతబలవంతముజేసినను నిజగృహంబున కరుగవలచి లేచివెడలి పోయెను.

౨

ఆయువతిపేరు తిలోత్తమ. ఆమెజనకుని నామధేయము మాధవశర్మ. తిలోత్తమకుఁ దల్లి చిన్ననాటనే మరణమయ్యెను. మాధవశర్మ మరల వివాహముజేసికొనలేదు. తిలోత్తమ త్రిలోకసుందరి. నవయౌవన. ఆమెసౌందర్యము దిగ్దిగంతముల పేరు మోగిపోయినది. సౌందర్యసుగుణాదులు దాచినదాగవు. సంపంగి పుష్పము, కస్తూరి మొదలగువాటినిదెచ్చి దాచిపెట్టినను వాని సుగంధము పరిమళింపకుండనుండునా? అట్లనే ఆమెసౌందర్యము

ఢిల్లీశ్వరుని జెవినోకెను. ఆమెరూపచిత్రమును గూఢచారులవలన దెప్పించి జూచినంతనే ఔరంగజేబు కామబాధకు లోనయ్యెను. ఆమెను చేజిక్కించుకొనవలయుననెడి సంకల్పముగల్గెను. మాస ములు గడచినకొలదియు సంకల్పము తీవ్రరూపము ధరింపసాగెను. కాని యామెను ఢిల్లీకిగొనితెచ్చు నుపాయాంతరము మాత్రము ఔరం గజేబునకు దోచలేదు.

సాయంతనమున ఔరంగజేబు కేళీవిహారార్థమయి సౌధోపరి భాగమున అటునటు నడయాడుచుండెను. అట్టితరి దౌవారికు డరుగు దెంచి యొకచీటిని పాదుషాకిచ్చెను. ఔరంగజేబద్దానిని దిలకించి సంతసించి తనసంతసంబును పైకి కన్పడనీయకుండ దౌవారికునితో యావచ్చినవానిని తనరహస్యాలోచన మందిరమున ప్రవేశపెట్టు మని యుత్తరువిచ్చెను,

ఔరంగజేబు దర్శనమయినంతనే యానూతన పురుషుడు నేలకువంగి సలాములు చేయసాగెను.

ఔ రం గ జే బు

మీపేరు మహమ్మద్ ఇబ్రహీమా?

ఇ బ్ర హీ మ్

చిత్తము.

ఔ రం గ జే బు

మీ నివాసస్థలము గోలకొండయా?

ఇ బ్ర హీ మ్

చిత్తము.

ఔ రం గ జే బు

మీరు సేనాధిపతులని వినియుంటిని.

ఇబ్రహీమ్

పూర్వము. ఇప్పుడుగాదు.

ఔరంగజేబు

ఇప్పుడుకారా?

ఇబ్రహీమ్

కాను.

ఔరంగజేబు

ఎందువలన?

ఇబ్రహీమ్

నేడు గోలకొండలో ముసల్మానులు బ్రతుకుట చాలకష్టముగ నున్నది. మీరును వినియే యుందురు. మొన్న యిస్మాయిల్ అను ముసల్మాను బాపనవారికొలనులో స్నానముజేసినందుల కారుమాసములు ఖైదు విధించినారు.

ఔరంగజేబు

గోలకొండ వర్తమానములు వినుచున్నాము. సరియే! ఇప్పుడు మీరువచ్చిన కార్యమేమి?

ఇబ్రహీమ్

నేనిప్పుడు నిరుద్యోగిని, మేమచ్చటయున్న ప్రాణములగూడ గోల్పోవలసి వచ్చుననుటకు సందేహములేదు. అందువలన తమ పాదముల బట్టుకొని బ్రతుకవలయునని యేతెంచితిని,

ఔరంగజేబు

అవును నీచుడు, తానీషా, గోలకొండలో కాఫరులతో స్నేహము చేయుచున్నాడు. శివాజితో మైత్రినెరపినాడు. కాఫరులను మంత్రులనుగ జేసికొన్నాడు. చివరకు కాఫరునకే సేనాధిపత్యముగూడ గట్టబెట్టినాడు. వానిరాజ్య వినాశమొనరింప మేముదలపెట్టినాము.

ఇబ్రహీమ్

మీ సంకల్ప మదియేయైనయెడల కాఫరులుగూడ మనకు సాయము జేయగలరు.

ఔరంగజేబు

మంచిది. నిన్ను మాసైన్యాధీశులలో నొకనిగ జేర్చుకొందుము. అవసరమని దోచిన కాఫరులనందఱను మనవారినిగ జేయుము. ఏకనాధుని మదనపం తునుముందుగకడతేర్చు నుపాయమాలోచించు. వారున్నంతకాలము గోలకొండను గెలువజాలము...., నేటినుండియు మాకొలువులో నీవుండి గోలకొండ వ్యవహారముల జక్కబెట్టుము.

ఈవిధముగ ఔరంగజేబు ఇబ్రహీమును నియోగించెను.

౩

గోలకొండ పట్టణమున నొకసందులో పెంకులతోగప్పిన కుటీరమొకటికలదు, ఆకుటీరములో మధ్యభాగమందున్న గదిలో మేజాబల్ల యొకటియున్నది, దానిచుట్టును కుర్చీలున్నవి, ఆకుర్చీలలో కొందరు కూర్చుండియుండిరి. ఆబల్లమీద మద్యపాత్రము గలదు. వారామద్యమును యథేష్టముగ ద్రాగుచున్నారు, అట్టి సమయమున దలుపుదట్టినట్లు జప్పుడయ్యెను. వెంటనే వారు తలుపుదెరచినారు.

అప్పుడు మహమ్మద్ ఇబ్రహీం లోనబ్రవేశించెను. అక్కడ నున్న పరిచితుల నందఱను కుశలప్రశ్నలజేసి వసంతుడను యాతని మిత్రుని సమీపించి యాతనితోనేదో రహస్యము మాట్లాడుట కావలకు గొంపోయెను,

ఇబ్రహీమ్

నీవిప్పుడొక ఘనకార్యము జేసిపెట్టవలయును,

వ స ం తు డు

దారిద్ర్యాంబుధిలో మునిగియున్న నావలననేమికాగలదు.

ఇ బ్ర హీ మ్

దారిద్ర్యమా.........ఇదిగో, నీదారిద్ర్యము త్రుటిలో దీర్చివైచెదను, అనుచు ధనపుమూటను ఇబ్రహీమాతనికి అందించెను. వసంతుడు అచ్చెరువొందెను. ఆతని సంతసమునకు మేరలేకపోయెను.

ఇ బ్ర హీ మ్

వసంతా! మనమంత్రి నెరుంగుదువుగదా!

వ స ం తు డు

చిత్తము. ఎరుగుదును.

ఇ బ్ర హీ మ్

అతనిని ఢిల్లీపాదుషాయొద్దకు గొంపోవలెను.

వ స ం తు డు

బహుకష్టకార్యమే! సాధ్యమగునా?

ఇ బ్ర హీ మ్

నెరవేర్చిన నీకు పదివేల రూప్యముల బహుమానము,

వ స ం త కు డు

చిత్తము. ప్రయత్నించెదను. తమరిప్పు డెచ్చటనున్నారు.

ఇ బ్ర హీ ం

"ఢిల్లీలో" అనుచుతన నివాసస్థలము మొదయిన వివరముల జెప్పెను.

ఇబ్రహీము పోనుంకించి క్షణము సేపు నిలుచుండెను. వసంతునిజూచి "పోనిమ్ము మంత్రిని గొంపోవుట కష్టసాధ్యమే! అది యట్లులుండనిమ్ము. మాధవశర్మను యెరుగుదువుగదా?"

వసంతుడు

చిత్తము. చిత్తము. బాగుగ నెరుగుదును.

ఇబ్రహీం

అతని కూతును?

వసంతుడు

ఉత్సాహముతో....ఎరుగుదును....ఇబ్రహీంవంక నెగదిగ జూచి "ఆమె ఢిల్లీకి జేర్పింపుమని యాజ్ఞయా?"........తమకీడు జోడుగ నుండును. ఆమె త్రిలోకసుందరి. ఇంకను అవివాహిత.

ఇబ్రహీం

ఈమాటలన్నియు నప్రస్తుతములు. ముందుగ తండ్రిని కూతును ఢిల్లీకిచేర్చు ప్రయత్నములో నుండుము. ఎప్పటి కప్పటికి విషయములను నాకు తెలియజేయుచుండుము. నీకవసరమయిన సాయమంతయు జేయగలము!

ఈమాటయిజెప్పి మరికొంతధనము ఇబ్రహీము వసంతుని కిచ్చి వెడలిపోయెను.

౪

మార్తాండుడు ధీరవ శత్రురాజవరవిదళిత తీవ్ర ప్రతాపుడై యాశలు దిగనాడి యంబుధియే శరణంబని పశ్చిమసముద్రమును జొచ్చెను. నిశాకాంత ధరించిన నీలాంబరములోయున నల్లదలం జీకట్లలముకొనసాగెను. పక్షిసంతానము తమగూండ్ల జేరికొనియెను. నిశాకాంత పర్వేశించు పట్టెముంచమోయన నాకసంబుదోచెను. అంధకారమతి విస్తారముగ నుండెను.

అట్టియెడ గోలకొండ ఫస్త్రహాస్మృయమున ఏకాంత గృహ

మున తానీషా ఏదియో నాలోచించుకొనుచు నటునిటు పచారుచేయు చుండెను.

తానీషా ఠీవి, కళ వర్ణింప నశక్యము. ఆయన వయసు నలువది సంవత్సరములకన్న నెక్కుడుండదు. హిందూ ముసల్మాను మత రహస్యములనన్నిటి గూలంకషముగ నవగత మొనరించికొని నాడు. ఉభయమతస్థులను ఉభయనేత్రములభాతి జూచుచు రెండవ రామరాజ్యముగ గోలకొండ రాజ్యమును బరిపాలించుచుండెను. కాని నేడేలకో కొంచెము విచారముతో నున్నాడు. కారణము దురూహ్యము.

రాత్రి గడచిన కొలదియు ఆయన పచారుచేయుట వేగ మయ్యెను. అట్టితరి తానీషా యెట్టయెదుట సాక్షాత్తు శివుడోయన విభూతిరేఖలు ముఖమునదాల్చి తీర్చిదిద్దిన కాయముతో బ్రాహ్మణ ముఖ్యుడు నిలచెను, అతనిని జూచినతోడనే తానీషా వదనమున సంతోషముట్టిపడుచు "మదనపంత్‌జీ! ఈనిశాసమయమున రాము స్వయముగ రావలసినంత యగత్యము గల్గినదా?"

మ ద న పం త్ జీ

ఈసమయమున వచ్చినందులకు దేవరవారు క్షమింపవలయును. ఢిల్లీపాదుషాయొద్దనుండి యిప్పుడేయొక కమ్మవచ్చినది.

తా నీ షా

ఏమి! పాదుషా యొద్దనుంచియా?

మ ద న పం త్ జీ

చిత్తము.

తా నీ షా

ఆలేఖను విన గుతూహలముగ నున్నయది.

2

మదనపంత్ జీ

చిత్తము; అని ఆయుత్తరము నీవిధముగ జదువ సాగెను.

గోలకొండ తానీషాకు ఢిల్లీపాదుషా వ్రాసియు లేఖార్థములు:-

మీప్రవర్తన మతినిచిత్రముగ నున్నది. మీరు కాఫరులతో స్నేహము జేయుచున్నారు. నాకు బలవద్విరోధియగు శివాజీతో స్నేహమొనరించినారు. కాఫరులగు ఏకనాథచక్రధరుల కున్నతోద్యోగముల నిచ్చి గౌరవించుచున్నారు.

ముసల్మానులకు మీరాజ్యమున నిలుపనీడలేకుండ జేయుచున్నారు.

ఇబ్రహీంను ఏల పౌషహాల్కార్ పదవినుండి తొలగించితిరి. బాపనవారి కొలనులో స్నానమొనరించినంత మాత్రమున మనమతస్థునికేల శిక్ష విధించితిరి? ఇంకనిట్టి వెన్నియో గలవు. మీచర్యలను పట్టిచూడ మీరు ఖురానుకు విరుద్ధముగ నడచుట స్పష్టమగుచున్నది.

మీరీ యప్రవృత్తినలను సరిజేసికొనక పోయినయెడల మీ రాజ్యముమీద దండెత్తిరాగలవాడనని తెలియజేయుచున్నాను.

ఔరంగజేబు,

తానీషా

అమాత్యశేఖరా, నేనుముసల్మానుపక్షపాతము వహించనందులకు ఔరంగజేబు నాతో శత్రుత్వము వహించుచున్నాడు. అయినను ఔరంగజేబు కొఱకీనాడు పక్షపాతము వహించజాలను,

మదనపంత్ జీ

తాము సెలవిచ్చినది సత్యము.

తానీషా

ఈలేఖకుదగిన సమాధానము మీరును యోజింపుడు. రేపే జవాబు నంపవలయును.

మదనపంత్‌జీ

చిత్రము.

*

నాటిదిన మమావాస్య. చిమ్మచీకటి యెల్లయెడల వ్యాపించెను. ప్రపంచమెల్ల నంధకారబంధుర మయినది. కన్నుబొడచుకొన్నను గానవచ్చుటలేదు. జగమంతయు గాఢసుషుప్తిలోనున్నది. మాధవపన్తగూడ గాఢనిద్రాపరవశుడై యుండెను.

అర్ధరాత్రమున మాధవపన్త హర్మ్యమున పెద్దచప్పుడయ్యెను. అందుకు పన్త యులికిపడిలేచెను. లేచినంతనె తలగడక్రిందనున్న ఖడ్గముకొఱకు యాతనిచేయి వెదుకబోయెను. నిశితకరవాలము చేత ధరించి నలుపంకల గలయజూచెను. ఒక మూలనతనికి నల్లని వికారమగు వ్యక్తి కానవయ్యెను. అతడావ్యక్తిని ఢాకినీగణములో నొకడని తలచెను, తక్షణమే దిటవుదెచ్చుకొని "ఎవడవురా నీవు" అని బిగ్గఱగ గద్దించెను, ఆవ్యక్తి జవాబీయలేదు, తత్క్షణమె నలుపంకలనుండి మ్లేచ్ఛులొక్కసారిగ మాధవపన్తపైబడిరి. ఆతని చేతిలో ఖడ్గము నూడబెఱికికొనిరి. కొందఱతని కాలుసేతులు గట్టివైచిరి. మఱికొందఱతనినోట నిట్టెగుడ్డలు గ్రుక్కిరి. క్షణలేశములో మాధవపన్త ఖైదియయ్యెను.

ఆగదినానుకొనియున్న గదియె తిలోత్తమ శయనమందిరము. అచ్చటగూడ నేదో చప్పుడు యగుచున్నట్లు మాధవపన్తకు దోచెను. పన్తసంశయాకుల మనస్కుడయ్యెను.

అప్పుడు తిలోత్తమను జూచినవారు మహిషాసురమర్దని యని దలంపకమానరు. ఆమెకన్నులెఱ్ఱనై క్రోధదుర్నిరీక్ష్యము లయ్యెను. ఆమె తురకవానిని "దుర్మార్గుడా—యీయర్ధరాత్రమున నంతఃపురమునకు రాఁగారణమేమి? మాభటులేల నిన్నులోనికి రానిచ్చిరి? నీవెవడవు?" అని ప్రశ్నించెను.

తురక

సుందరీ— నీభటవర్గము యమపురికి కావలిగాయుటకు వెడలి పోయినారు. నీతండ్రి మాకు ఖైదీయయినాడు. నీయంతట నీవు వచ్చి బండియెక్కిన సరియే! లేనిచో నిన్ను నిర్బంధించి గొంపోగలము.

ఈతురకయే ఇబ్రహీము. తిలోత్తమ యాతనిని గుర్తు పట్టెను. అతని కండకావరమామె యెఱుగనిదికాదు. ఆమె తన నిస్సహాయతను పరిపూర్ణముగ గుర్తించెను. తన పవిత్రమాంగము పవిత్రమగుటకన్న తనంతవెడలిన మంచిదని నిశ్చయించెను.

బండిసాగెను. మాధవవర్మ యేమయ్యెనో యామెకు దెలియదు. తిలోత్తమ యేమయ్యెనో మాధవవర్మకు దెలియదు.

౭

గోదావరీనదీ సమీపమున నొక మహారణ్యము గలదు. అక్కడ మట్టమధ్యాహ్నమైనను చండకిరణుని కిరణములులోనికి జొరవీలులేనంత నిబిడముగ నల్లుకొనిన లతలచేతను వృక్షసంతతి చేతను నిండియుండెను.

సంజకెంజాయ పశ్చిమమున నలముకొనుచుండెను. సూర్యుడు సమయవధూటిచేతి కుంకుమభరిణెయో యనగ దోచెను. ఆభీకరారణ్య

మున నొక బాటగలదు. అది విశాల మయినదికాదు. ఆసమయ మున నాబాటవెంట నొక యాశ్వికు డేగుచుండెను. అతని ముఖమండల మత్యంత సుందరముగ నుండెను. గమ్యస్థానమునకు త్వరితముగ జేరవలయునని గాబోలు నతడు గుఱ్ఱమును పడిపడిగ బరుగెత్తించుచుండెను,

ఆగుఱ్ఱము వేగముకన్నను వేగముగ చీకటియాకసము నావరించుచుండెను వెనుకనుండి గుఱ్ఱపు డెక్కలచప్పుడు వినవచ్చుచుండెను. అతడు బాటసారులెవరో వచ్చుచున్నారని తలచెను. ఒకక్షణమాగి యాబాటసారులను కలియవలెననుకొనెను.

ఆయాశ్వికుడు కొంచెము మందగమనతో బోసాగెను. వెనుక వచ్చుచున్న వారి మాటలీ విధముగ నాతనికి శ్రవణగోచరములయ్యెను.

ఒకడు

ఇదియే యదను. రండు. రండు.

మరియొకడు

తరుణముమించిన దుఃఖపడవలసివచ్చును. పదండి, త్వరగపదండి,

ఈవిధముగ నొకరి నొకరు పురికొలిపికొనుచు వారు తమ గుఱ్ఱముల నొగ్గికళ్ల స్వారికివదలిరి. ఎవరోతనను వెంబడించుచున్నారని ఆ అశ్వికుడు గమనించెను. అతడు గుఱ్ఱమును తన్నెను. అది బహువేగముగ పరుగిడసాగెను. వెనుకనుండి వచ్చుచున్న వారిని యదిగూడ వసిగట్టెను, కాని ప్రయోజనము లేకపోయెను. వారందరు మెఱపుతీగవలె నొక్కసారిగ నతనిపైబడిరి. అతడు విగతాశ్వుడయ్యెను. అతడు ఒరనుండి కరవాలము నూడబెఱికెను.

వారీతనిపైబడిరి. ఒంటిరిగ వారిని అతడు నిగ్రహించ దలచెను. త్రుటిలో అయిదుతలలు క్రిందపడినవి. కాని యాతనికి అయాసము హెచ్చయ్యెను,

అట్టిసమయమున ఆగుడాగుడన్న శబ్దము విననయ్యెను. మెఱపుతీగె మెఱసినట్లు చక్రధరుడు తోచెను. అతనివెంట కొంత భటవర్గము గూడగలదు. క్షణములో శతృలందఱు మడసిరి.

చక్రధరుడు తన భటులను సమీపగ్రామమునకేగి పల్లకియు దాగడలను దేనాజ్ఞాపించెను. అప్పుడే ఏకనాథునకు స్మృతి వచ్చుచుండెను, చక్రధరుడాయనకు నమస్కరించెను.

ఏ క నా థు డు .

చక్రధరా! నీవొక్కక్షణ మాలస్యముజేసినయెడల వారునన్ను కడతేర్చియుందురు.........మీరెట్లీసమయమునకు రాగల్గితిరి?

చ క్ర ధ రు డు .

దైనికము. నేను గ్రామాంతరమునుండి వచ్చుచుంటిని, ఖడ్గధ్వనికి ఏమియో గనుగొందమని వచ్చితిని. వారలను సంహరించి ధన్యుడ నయినాడను.

ఏకనాథుడు ఆయాసపడుచుండెను. పల్లకివచ్చినది. ఆయన నందుంచి ప్రక్కగ్రామమునకు గొంపోయిరి,

౭

సకల సామంత నృపాల సంసేవితమయి వీరభట వర్గయుతమయి భూలోక స్వర్గమోయన ఢిల్లీరాట్సభామందిరము భాసిల్లుచుండెను.

ఆ సభామంటపమునందలి మయూరాసనమును కన్నులారఁ గాంచి తీరవలయును. వర్ణింప నెవరికయిన నశక్యము. ఆది షాజహాన్ చక్రవర్తి ఆరుకోట్ల రూప్యములు వ్యయపరచి నిర్మించెను, అట్టి సింహాసనము నెవరు నిదివఱకు నిర్మించలేదు. ఆ సింహాసనమును నేడు ఔరంగజేబు అధిష్టించెను.

ఔరంగజేబు తండ్రిని చెఱబెట్టెను ఱమ్ముల మాయోపాయముల నావలకుఁబంపివైచెను. కడగొట్టు తమ్ముడు మురాదును మృతినొందించెను. అతని మాయోపాయములు సర్వత్రజయము గాంచెను. కాని ఒక్క శివాజియొద్దమాత్ర మాయనయాటలు సాగలేదు.

ఔరంగజేబు ఎన్నడును ఏరిని నమ్మువాడుగాడు. ఒక ప్రయోజనమున కొకని నియోగించినప్పుడు వానిని నమ్మజాలడు. వానిమీద మరియొకనిని గూఢచారిగ నియమించును. వారుభయులు ఆబద్ధమాడుదురేమోయను శంకతో వారిరువురమీద మరియొక మూడవవానిని గూఢచారిగ నియమించును.

ఔరంగజేబు నిజమయిన ముసల్మాను మతావలంబియనియు నిరాడంబరుడనియు చరిత్రకారుల యభిప్రాయము. కాని మతాసక్తిగాని నిరాడంబరతగాని యాయనకు వయస్సు జెల్లినతరువాతనే యబ్బినవి. ఆయన మతాసక్తి మొదట హిందూమత సంస్థలధ్వంసము జేయుటతో నారంభమయ్యెను. కాశీదేవాలయము పడగొట్టించి మసీదుమెట్లుగ నాదేవాలయ శిధిలముల నుపయోగించెను. జుట్టున్నంత మాత్రముననే హిందువులకు జిజియాపన్ను విధించెను. ఇకనతని న్యాయపరిపాలనమునుగూర్చి యొక్కమాటజెప్పిన జాలును. చెరసాలయం దెవరినునిచినను మరి విచారణయెలేదు,

విముక్తియను నదంతకుముండెలేదు. హిందూసంఘమన్న యాతని కోపమింతింతగాదు. ఇకహిందూ సంఘమును స్నేహభావముతో నెవరయిన జూచిన వారిని సంహరించనిదే ఆయన నిద్రపోజాలడు.

గోలకొండతానీషా హిందువులతో సఖ్యము నెరపుచున్నాడు. గోలకొండ రాజ్యము మీద నెన్నడో ఔరంగజేబు కన్నువైచెను. ఇప్పుడా రాజ్యముమీదికి దాడివెడలుటకొక చక్కని యుపాయము గూడ దొరకెను.

ఆనాడు సింహాసనమధిష్ఠించినది మొదలు యాతని మొగ మెఱ్ఱవడి క్రోధదుర్నిరీక్ష్యముగ నుండెను. సభాసదులతని మొగము వైపుజూడ భయపడిరి. వారొండొరులతో గుసగుసలాడుచుండిరి. అట్టిసమయమున పాదుషా సింహాసనము మీదనుండిలేచి నిలుచుండెను. సభాసదుల చూడ్కులన్నియు నతనిపై ప్రసరించెను. వారందరు నిశ్శబ్దముగనుండిరి. అప్పుడు ఔరంగజేబు పాదుషా యిట్లనియెను.

"సభాసదులారా, సామంతనృపాలురారా, సైన్యాధీశులారా, నేటిదినము గోలకొండనుండి యొకకమ్మ వచ్చినది. దానిని మంత్రివర్యుడు చదువును. మీరందరు సావధాన మనస్కులరై వినుడు" అనిచెప్పి ఔరంగజేబు ఆసీనుడయ్యెను.

అపుడు మంత్రివరుడు మేఘగంభీరనిస్వనముల నిట్లని చదువదొడగెను.

"శ్రీరాజమాన రాజపూజితులయిన ఢిల్లీశ్వరునకు గోలకొండ తానీషా యాజ్ఞను మంత్రివార్యియు విన్నపములు:—

ఉత్తమవంశ సంభూతా, తాము చక్రవర్తులు, మేమన్ననో నవాబులము. మారాజ్యమున మాయిష్టము వచ్చినవారికి మంత్రి

పదవినిచ్చు యధికారము మాకుగలదు. అందులకు తాము ప్రశ్నించుటకు వలనుపడదు.

తాము సర్వజ్ఞులు. అల్పజ్ఞులమయిన మేము విశేషము వ్రాయ నవసరములేదు. దేవునకు హిందువులనియు, ముసల్మానులనియు భేదభావము లేదు. దేవునకు మానవలోకముమీద పుత్రప్రేమ యన్నసంగతి సర్వమతసిద్ధాంతములు నేకగ్రీవముగ నంగీకరించుచున్నవి. హిందూదేశమును, హిందువులను పరిపాలించుచు వారి మీదనే కాఠిన్యము వహించుట న్యాయమా?

మహమ్మదీయు లన్నంతమాత్రముననె నారాజ్యమున నేను యున్నత పదవుల నీయజాలను. యోగ్యతల ననుసరించియే నారాజ్యమున రాజకీయ పదవులయందు వ్యక్తుల నియోగించుచున్నాను.

మీరు జిజియాపన్నును మీరాజ్యమున విధించిరి, అట్టిది నేను చేయజాలను. ఏముసల్మాను చక్రవర్తియు జేయజాలడు. మీతాత అక్బరుపాదుషా యెన్నియో క్రొత్తపన్నుల విధించినను జిజియాపన్ను విధించెనా? మీకును మీపూర్వులకును హస్తిమశకాంతరము భేదమున్నది.

మీకిప్పుడు నేను భయపడి హిందువుల హింసించిన రేపు దేవునకుత్తరవాదిని గానక్కఱలేదా? మీయిష్టము వచ్చినయెడల మీరు దండెత్తుడు. మాకు దేవుడే సాయముగును.

ఇట్లు,
తానీషా.

ఈ యుత్తరము వినగనే సభాసదులందరు తలలెత్తిరి. వారి ముఖములమీద సంతసపు కళయుదోచెను.

మరల ఔరంగజేబు లేచి యీవిధముగ నుపన్యసించెను.

" సభాసదులారా! వింటిరిగదా యీలేఖను. గోలకొండ తానీషా, మదాంధుడు. కండకొవ్వివ్వన పాదుషానైన నన్నుగూడ సరకుగొనక యిట్టి లేఖను వ్రాసెను. వాని నాలుక వేయి ఖండ ములుగ గోసినను పాపములేదు.........

జాజ్వల్య మానమైన జ్యోతిపై శలభ మురుక సమకట్టిన భాతి యీతడు మనపై గత్తికట్టెను.

సభాసదులారా! ఇదే ప్రతి. ఢిల్లీ పాదుషా ప్రతిన చేయు చున్నాడు. గోలకొండను ధ్వంసముజేసి తానీషా యెదపై నావామ పాద ముంచక పోతినేని నేను మహమ్మదీయుడనె కాను. "

ఈ విధముగ భయంకర సమయము గావించి ఔరంగజేబు అంతఃపురమున కేగెను.

౮

ఇబ్రహీము తిలోత్తమను ఢిల్లీకి గొనివచ్చెను. అకన్యను జూచినది ఇబ్రహీమునకు కామబాధ యారంభమయ్యెను. అందు వలన నా కాంతను ఔరంగజేబుకడకు గొనిపోవుటకు ఇబ్రహీము ఇచ్చగించలేదు. ఇబ్రహీము నిజమందిరముననే తిలోత్తమను నిలిపి యకన్యను స్వస్త్రీగచేసికొను ప్రయత్నముల నారంభించెను.

ఔరంగజేబు గోలకొండ ధ్వంసము జేయుటకు ప్రతినచేసి నప్పటినుండియు సందఱమీదను మండిపడుచుండెను. సేవకులం

దలు కత్తిమీదిసాము విధముగ నాతనితో మెలగుచుండిరి. ఆతనికి గోపము దెప్పించుటయన్న మృత్యుకన్యను వరించుటయే!

ఔరంగజేబు ప్రాసాదముపై నిటునటు షికారుచేయుచుండెను. అతని మొగ మెఱ్ఱబడి నెత్తురు గడ్డవలె నుండెను. కొంత సేపటికతడొక పరిచారకుని పిలిచెను. వాడరచేత ప్రాణముల నిడుకొని దూరమునుండి వంగి వంగి సలాములు జేయుచు నిలుచుండెను.

“ఇలీంఖానును పిలిచికొనిరమ్ము” యని యాజ్ఞాపించెను.

ఇలీంఖాను భయభ్రాంతుడై అల్లాకు మ్రొక్కుకొని సత్వరముగ పాదుషాయెదుట ప్రత్యక్షమయ్యెను.

“ఇలీంఖాన్—నీవు తక్షణము ఇబ్రహీమును అతనియింటనున్న వారినందఱను యిక్కడకు జేర్పుము. అవసరమని తోచిన వలసిన భటవర్గమును దీసికొనిపొమ్ము. నీకొఱకై ఎదురుచూచుచుందును. ముందుపొమ్ము”

వెంటనే ఇలీంఖాన్ వెడలిపోయెను. ఔరంగజేబు అక్కడనే యట్టులనే పచారు చేయుచుండెను.

ఇలీంఖాన్ ఇబ్రహీమును తిలోత్తమను మాధవవర్మను వెంటనిడుకొని పాదుషాయెదుట ప్రత్యక్షమయ్యెను. ఇబ్రహీమును జూచిన తక్షణమే ఔరంగజేబు కాలాగ్ని రుద్రునివలె మండిపడుచు “నిన్ను చేరదీసినందులకు తగినఫలమిదియేనా? ఈ కాంతనుదెచ్చి నీవె పాణిగ్రహణ మొనరించుకొన దలచితివా? పాదుషాయన్న నీకింత నిరసనయా?” అనుచు ఇలీంఖానుతో “ఇతనిని మాధవ వర్మను కారాగారాధిపున కొప్పగించి నీవింటికేగుము” అని యాజ్ఞా

పించెను. తిలోత్తమను ఆగ్రా రాచనగరులో యుంచుటకు దానిసల నియోగించెను.

ఔరంగజేబు సమరసన్నాహములుచేయ నాగ్రానగర మును వుగ నుండునని కొంతకాలమచ్చటయుండ నిశ్చయించెను. అతడప్పు డప్పు డాగ్రానగరమున నివసించుట యలవాటు. కాన నచ్చటగూడ నతనికి ఢిల్లీయందువలెనె అంతఃపురములు గలవు.

రాజ్యకార్య నిర్వాహకులతోడను సైన్యాధీశ్వరులతోడను ఔరంగజేబు తిలోత్తమను పంపిన మరునా డాగ్రా నగరమున కేగెను. ఔరంగజేబెచ్చటికి వెడలినను అంతఃపుర స్త్రీజనముతో వెడలుచుండుట యలవాటు. కాని యీ మారా విధముగ జేయలేదు. అందులకు ఔరంగజేబు శుద్ధాంతమంతయు నాశ్చర్యము నొందెను. గోలకొండనుండి తిలోత్తమకన్య యరుదెంచినట్లు వారలకు దెలియదు.

తిలోత్తమ ఆగ్రా నగరమున చంద్రకాంత శిలానిర్మిత దివ్య భవనమున బందియై యుండెను. ఆభవనము బహువిధ ప్రతిమాలంకృతమయి కన్నులపండువు చేయుచుండెను. తిలోత్తమయున్న గదియంతయు పునుగు, జవ్వాది, అగరు మొదలగు వానిచేత ఘుమఘుమా రావములు గొలుపుచుండెను. మల్లెలు, మొల్లలు విరజాజి మొదలగు పుష్పచయముతో నాగది యలంకృతమయి యుండెను.

ఔరంగజేబు సాయంసమయమున తిలోత్తమయున్న భవనము ప్రవేశించెను. తిలోత్తమ ఔరంగజేబును జూచినంతనే లేచి నిలచెను. బోనులోనున్న యాడుపులివలె నామె యాక్రోశించుచుండెను. ఔరంగజేబు మందహాసముతో "కన్యా ఎందులకేడ్చె

దవు? నీకిట్టి పేలతనంబేల? నీతండ్రి కున్నతోద్యోగ మిచ్చెదను. నిన్ను నా రాణులందఱు గొలచునట్లు చేసెదను.........

తి లో త్త మ

సర్వజ్ఞులయిన మీకు నేనేమి జెప్పగలను? నేను నీకు పుత్రికవంటి దానను. నాతోడిపొందు నీకు మహా పాపము.

ఔ రం గ జే బు

ఆహా! ఏమి! నీవా నాకు బుద్ధులు గఱపునది? బాగున్నది? నీవు సన్నాల్లవో........

తి లో త్త మ

నీచండశాసనముల నేనెఱుగనిదానను గాను, కాని నేను హిందూ వన్యను. శవరూపమునదప్ప నన్ను నీవు పొందజాలవు.

ఔ రం గ జే బు

వన్నదానవని యూరకున్న కొలదియు నెత్తికెక్కు చున్నదానవు. ఇదిగో నీకు నెల గడువిచ్చితిని. అప్పటికి నీవు నాకొడబడవో నిన్ను బలిమిని నా దానినిగ జేసికొందును. నీవేమిచేయుదువో చూచెదను.

ఈ మాటలని ఆమెముఖమునయిన వీక్షింపకుండ ఔరంగ జేబు పాదుషా యచ్చటినుండి వెడలిపోయెను.

౯

మంత్రి సామంత బంధుమిత్రాదులు గొలుచుచుండ గోల కొండ తానీషా నిండుగొలువుదీర్చి యుండెను. అనసూయమున

ఆసభామధ్యమున కొక పురుషు డరుగుదెంచెను. అతనిపై నందఱి దృష్టు లొక్కసారిగ బడినవి. అతడు బ్రాహ్మణునివలె నుండెను.

ఆ బ్రాహ్మణుడు ఆనిండుసభలో తానీషాతో "నృపాల చంద్రమా! నాయందు దయయుంచి నాదీనచరిత్రము వినుడు.

నేను ఢిల్లీ పాదుషా యాస్థానమున మొన్నటి వఱకుంటిని. నేను హిందువుడ నయినకారణమున ఆయన నన్నుకారణముగ దూలనాడెను. తరతరములనుండి మావా రాస్థాన విద్వాంసులన్న మాటనైన దలపెట్టలేదు. నాముఖమున తిలకముధరింపరాదని నిశ్చయించెను. నేనందుల కొప్పుకొనలేదు. ఆయన నన్ను తన యాస్థానమునుండి వెడల నడిపించెను. దేవర యాస్థానమున నాకు జోటుండక పోవునాయని వచ్చినాడను. ఇక దేవర యను గ్రహము." అని చెప్పి చేతులు జోడించెను.

తానీషా ప్రశాంత వదనముతో "తమపేరేమ" ని ప్రశ్నించెను.

"నా పేరీశ్వరశర్మ"

"ఈ నాటినుండియు మా యాస్థాన విద్వాంసులలో మీరొకరు" యనిచెప్పి తానీషా కొలువు చాలించెను.

ఈశ్వరశర్మవలన ఢిల్లీ వృత్తాంతములను దెలిసికొనవచ్చునని మంత్రివర్యుడు దలచెను. ఈశ్వరశర్మ మంత్రి ముఖ్యుని అతిథియయ్యెను. కొలదిరోజులలోనే ఈశ్వరశర్మయు మంత్రి ముఖ్యుడును పరమ మిత్రులయిరి.

* * *

"గోలకొండ తానీషా నన్నతిగౌరవముతో జూచుచున్నాడు. మంత్రియు నాయందతిస్నేహబద్ధుడై యున్నాడు. ఆహా! తురుష్కుల

గొలువున మాయోపాయమున జేరితిని. వారియుప్పుతిని వారి ముప్పు గోరుట న్యాయమా! ఏమిసేతును? బిచ్చమెత్తికొనియైన జీవనము జేయవచ్చును; గాని నమ్మినవాని మోసపుచ్చుటకన్న పాపమొకటి గలదా! అయినను నేనేమి సేయగలవాడను,...........

ఇకాౘార్యమునకు దిగకయే యుండవలెను. దిగితిని. ఔరంగజేబు డబ్బుతింటిని. ఇప్పుడు జంకేలనో తెలియుటలేదు. ఇప్పుడు నాకిట్టి బుద్ధియేల పుట్టవలెను............

మదనపంత్‌ను ఢిల్లీకి గొంపోవుటయే కర్తవ్యము. పాదుషా నన్నుందఱకన్న నెక్కుడుగ గౌరవింపక మానడు...........అది యునుగాక నేజేయున దేమున్నది? సర్వమును అపరాత్పరుదే జేయించు చున్నాడు. ఇదియంతయు కాలమహిమ కర్మానుసారముగ సమస్తకార్యములు జరుగుచున్నవి.....,....వృథాయోజనలతో నాకు వచ్చునది పోగొట్టుకొన నేల?"

ఈ విధముగ వసంతుడు తలపోయసాగెను. అతడు దాౖహ్మణ వంశమున జనించెను. దుష్టవర్తనులతో జేరెను. పరమదారిద్ర్య మాతనిని యావరించెను. ఈశ్వరశర్మ యను పేరుతో ఇబ్రహీం పనుపున తానీషాయొద్ద చేరినాడు. కేవల దారిద్ర్య వశమున నాతడీపని కియ్యకొనెను.

౧౦

ఎటువంటి మేధావంతుడైన పొరబడుట సహజము. అంత మాత్రమున అతనిని తెలివితక్కువ వాడనుటకు వీలులేదు.

అనాడామావాస్య. పైగ ఆకసము మబ్బులుపట్టి యుండెను. గాఢాంధకారము. ఆసమయమున మదనపంతు ఈశ్వరశర్మ సహితుడై గోలకొండ సందుగొందులనుండి యెచటికో నేగుచుండెను. కొంతసేపు నడిచిన దరువాత వారు విజన ప్రదేశము జేరికొనిరి. ఆసమయమున మదనపంత్ ఈశ్వరశర్మతో "వారిప్పటికి వచ్చి యుందురా?" యని ప్రశ్నించెను.

ఈ శ్వ ర శ ర్మ

కాబట్టియే మిమ్ముల నిప్పుడు దీసికొని వచ్చితిని.

మ ద న పం త్

ఛీ ఛీ....చక్రధరా! హిందూజన్మ మెత్తినావు. గోలకొండ తానీషా సొమ్మునుదినుచు యతనికి గీడు తలపెట్టినావా?

ఈ శ్వ రి శ ర్మ

ఇట్టివారి నేమిజేసినను పాపములేదు.

మ ద న పం త్ జీ

చక్రధరునిగూర్చి యిన్నిదినము లేమోయని దలచితిని. ఇంతకాలము పామును తలక్రింద నిడుకొని నిదురించితినా?............

ఈవిధముగ మాటలాడుకొనుచు వారాపురి బాహ్యప్రదేశమున నొక పెంకుటింటి సమీపమునకు బోయిరి. అప్పుడు ఈశ్వరిశర్మ మదనపంతుతో "మనముండవలసిన ప్రదేశమిదియే" యని ఆయనను ఆకుటీరములోనికి దీసికొనిపోయి కూర్చుండబెట్టి ఏదియో కనిపెట్టువానివలె ఈశ్వరశర్మ బయటికి వచ్చెను. తోడనే యొక విగ్రహ మీ గాఢాంధకారములో ఈశ్వరశర్మ యెదుట ప్రత్యక్షమయ్యెను.

"బండ్లు సిద్ధముగ నున్నవా?"

బండివాడు

దేవా! అన్నియు సిద్ధముగ నున్నవి.

ఈశ్వరశర్మ

అందఱును ఆయుధహస్తులై వచ్చినారా?

బండివాడు

చిత్తము.

ఈశ్వరశర్మ

అటులయిన కర్తవ్య ముపదేశించెదను. ఇటురమ్ము.

వారుభయులా చిమ్మచీకటిలో నేమియో రహస్యముగ మాట లాడుకొనిరి.

*   *   *

"ఇదియంతయు నిజమేనా?.....లేక చిత్త విభ్రాంతియా? చక్రధరుడిట్టి కుత్రలు జేయునా?........ఇది నన్ను జంపుటకేదియైన మోసము కాదుగదా! ........ఎందుకగును? నిన్ననేగదా యుత్తరము జూచితిని. సంశయమేల?

ఆయుత్తరము ఈశ్వరశర్మ కల్పితమా? ఏలకల్పించవలెను. శర్మ బుద్ధిమంతుడు. నామిత్రుడు...అయినను యిదియంతయు నేదోవిధముగ నున్నది. నా కన్నదరు చున్నది.... ...ఏమికీడు మూడనున్నదో?

ఈవిధముగ మదనపంతు అచటగూరుచుండి యోజించు కొను చుండెను, హఠాత్తుగ నాతనియెదుట కారునలుపు వ్యక్తులు నిలచిరి. వారందఱి చేతులను బడితెలుండెను. మదనపంతు విభ్రాంతు

దయ్యెను. అతడు నిరాయుధుడు. అతనికేమియు దోచలేదు. మెదలకుండ నిలుచుండెను. వారతనిని బయటికి నడువుమని కనుసన్నలతోనే యాజ్ఞాపించిరి, మదనపంత్ శిలా విగ్రహమువలె నచటినుండి కదలలేదు. వారేమి చేయుదురో చూడ సంకల్పించు కొనెను.

వారలలో ముఖ్యువి యాజ్ఞ ననుసరించి ఇద్దరాతనిని బంధితుని జేసిరి. వెంటనే మదనపంతును బండిలో పడవైచిరి. ఆశకట మతి త్వరితముగ సాగెను. బండివెంట ఆయుధపాణులైన భటులు నడుచుచుండిరి.

మదనపంతు గొంత సేపటికి బండిలోనున్న అపరిచితునితో "ఈశ్వరశర్మ నెరుగుదువా?" అని ప్రశ్నించెను.

అపరిచితుడు

నే నెరుగను.

మదనపంత్ జీ

నన్నిపు డెచటికి గొనిపోవు చున్నారు?

అపరిచితుడు

నీవు ఢిల్లీ పాదుషా ఖైదీవి. నిన్ను ఢిల్లీకి గొనిపోదుము.

మదనపంత్ జీ

చక్రధరుని మీరెరుగుదురా?

అపరిచితుడు

మాకు తెలియదు.

మదనపంత్ జీ

పిరికి పందలు! మోసమున నిటు గావించితిరి.

అపరిచితుడు

మీకు దెలియునట్లు మిమ్ములను దీసికొని పోవువారుందురా?

మదనపంతు సంభాషణము చాలించెను.

శకట మతివేగముగ బోవుచుండెను. అంతయు నంధకార బంధురమై యుండెను. అట్టి కటిక చీకటి సమయమున నొకఖడ్గము తళుక్కున మెఱసెను. బండి వెనుక నడచుచున్న వానిశిరము క్రిందపడెను. మరికొంత సందడియయ్యెను, మరి నాలుగు తలలు క్రింద దొరలెను.

బండి యాగిపోయెను. అందఱును భీత చేతస్కులయిరి. కొందఱు పిక్కబలముజూపి పలాయనమైరి. త్రుటిలో ఆ బండియు మదనపంతును మాత్రమచట నిలచిరి.

ఆయాపద్బాంధవుడు మదనపంతు బంధములను విడిపించెను. మదనపంతు ఆతనిని గుర్తించెను, తోడనే అతని కౌగలించుకొనెను. అతడు చక్రధరుడు.

చక్రధరుడు

తండ్రీ! ఇన్ని దినములనుండియు నన్నెఱిగుదురు. నేను దుష్టుల జేరితినన్న నమ్మితిరా?

మదనపంత్ జీ

చక్రధరా! మోసపోతిని.... ...నేను నిన్నుగూర్చి విపరీతముగ నమ్మినందులకు దగిన ఫలమనుభవించితిని........నీవు సమయమునకు రాగలిగినావు. సంతోషము........నీవెట్లు రాగలిగితివి?

చక్రధరుడు

జరిగినదంతయు నెమ్మదిపై తెల్పెదను.

మదనపంత్ జీ

ఈశ్వరశర్మ యెవడు?

చక్రధరుడు

వాడ లనాడు మనకొలువున కేతెంచినప్పుడే మనగుట్టు మట్టుల నరయవచ్చిన మోసగాడని తలచితిని. అతనితో తామిట్టే స్నేహము జేసితిరి. మీవద్దనుండి సమాచారముల గ్రహించి పాదుషా కంపు చున్నాడని నాకనుమానము తోచెను. అందువలన నేనతని చర్యల గనిపెట్టుచుంటిని. తుదకొక యుత్తరము నాచేతబడి యతని నిజ వృత్తాంతము, నిజనామధేయము దెలియవచ్చెను. మీతోడ నప్పుడే చెప్పదలచితిని. మీరిరువురు ప్రాణస్నేహితులుగ నుండుటజేసి నేచెప్పునది యబద్ధమని మీరుతలతురని యూరకుంటిని, కాని అది మొదలు మిమ్ముల నహోరాత్రముల కనిపెట్టు చున్నవాడను.

నేడు మీరిరువురు రాత్రి బయలుదేరుట జూచితిని. మీవెంట నంటి మీకుదెలియకుండ సమయమునకు రాగల్గితిని.

ఇపు డీశ్వరశర్మ జాడ కనుగొనవలెను. మీరు నిశ్చయ ముగ నింటికి జనుడు. నేను ప్రాతఃకాలమున తమ దర్శనము జేసెదను.

౧౧

భూలోకమున సమస్త నదులయందును మహా ప్రసిద్ధినొంది పాపుల పాప విమోచనము జేయుచు హిమవత్పర్వత శిఖరముల నుండి ప్రవహించుచు భగీరథీనది కలదు. ఆ సురనదికి దోబుట్టువై

నందువలన యమునానదియు హిందువుల పుణ్యనదులలో నొకటి. ఆగ్రానగర మాపుణ్య నదీతీరమున గలదు.

తూర్పున తెలతెలవారు చుండెను. కుక్కుటములు కుక్కురు కో యని కూయదొడగెను. మంద సమీరములు మెల్ల మెల్లగ వీచుచుండెను. దివాకరుడు దూర్పున పొడసూప దొడగెను. ఆసమయమున నా యమునా నదికి కొంతదూరమున నొక పురుషు డొంటరిగ గూర్చుండి యేమో యాలోచించు చుండెను.

అతనిచేత నొక కఱ్ఱయు, బైరాగులయొద్దనుండు కక్షపాల వంటిదియు గలదు. అందు కొన్ని బట్టలు మాత్ర ముండెను.

అతని దేహము బలిష్టమైనది. అతని గడ్డము నెరసి పోయెను. ముఖవర్చస్సుకును ఆ నెరసిన గడ్డమునకు సంబంధము లేకుండ నుండెను. అతడచ్చోట గూర్చుండి "ఉస్సు"ని నిట్టూర్పు విడచుచుండెను. అతడు బహు దూరప్రయాణము జేసెను.

"అయ్యో! నే తలపెట్టినపని వెఱ్ఱిపనియా?............ఔరా! ఔరంగజేబు పాదుషా యంతటి దుర్మార్గు డుండునా? అతడు స్త్రీ లోలుడు కూడ నయినాడు............తిలోత్తమ యింకను ప్రాణములతో నున్నదా?........నేనంతఃపుర మెట్లు చొరగలను?........హా! తిలోత్తమా! నీవెంత యాక్రోశించితివో? మాధవశర్మ నెట్టిచిక్కుల నా దుష్టుడు పెట్టుచున్నాడో?........తిలోత్తమా! నీరోదన మరణ్యరోదనము కాజాలదు. ఔరంగజేబును మించిన మోసగాడు, ఏకనాధుడు గలడు."

ఈ విధముగ నేకనాధుడు తలపోయు చున్నంతలోననే మార్తాండుడు కొంచెము ప్రచండు డయ్యెను, దగ్గఱనున్న మసీదు నుండి ముసల్మానుల కేకలు వినవచ్చు చుండెను. ఇక నచట

యుండుట మంచిదిగాదని తలచి ఏకనాథుడు రాజాంతఃపురమువైపు దారిబట్టెను.

రాజాంతఃపురమున ఔరంగజేబు గోలకొండ దండయాత్రకు వలయు నాలోచనలన్నియు బ్రతిక్షణముజేయుచుండెను. రేపో మాపో సేనలు గోలకొండకు పయనము కాగలవు. ఆగ్రా నగరమందంద ఱును గోలకొండను గురించిన ముచ్చటలతో పొద్దుపుచ్చు చున్నారు.

ఔరంగజేబు గోలకొండ దండయాత్రను గురించి యెంత శ్రద్ధవహించుచున్నను తిలోత్తమ విషయము మఱచి పోజాలక పోయెను. తిలోత్తమకిచ్చిన గడవు నేటితో సమాప్త మయ్యెను.

తన దీనా లాపములకు పాదుషా మనస్సు కఱగి తనను విడుదల చేయునని మొదట కొంతవఱకు తిలోత్తమ యాశపడెను.

ఆ యాశ నిరాశయైనది. అతని స్వభావ మామెకు దేటపడి నది.

ఇపుడామె ప్రాణములపైది యాశ పరిపూర్ణముగ ద్యజిం చెను. నిద్రాహారములు మాని యామె శుష్కించి పోయెను. పాదుషా పెట్టినగడవు సమీపించుచున్న కొలదియు నామె మృత్యు ద్వారము సమీపించ బోవుచున్న దానివలె యెంచుకొన సాగెను.

పాదుషా యవనపారసీక తురుష్కాది దేశ దేశములనుండి తెప్పించిన చిత్ర విచిత్ర వస్తువులను ఆమె కంటితోనైన జూడ లేదు. పాదుషా పట్టమహిషి యగుటకన్న నెక్కుడైశ్వర్యము లేదని యామెకు దెలియకపోలేదు. కాని యా ఐశ్వర్య మామెను వ్యామోహ పెట్టలేక పోయెను.

మాసముగడవు కడచిపోయెను. సాయంకాల సమయమున తిలోత్తమ తన ప్రత్యేక మందిరమున చింతాక్రాంత చిత్తయై గూర్చుండెను. ఏక్షణముననో ఔరంగజేబు పాదుషా తనను చూడ వచ్చుచున్నాడను వర్తమానము రాగలదు. ఈ యూహ యామెకు దోచగనే యామె అడలిపోసాగెను.

"హా! దీనబంధూ! నీదీనబంధు నామము సార్థకంబు చేయ దగదా! ఇది నాపురాకృత పాప ఫలము గాబోలు!........నే నెన్నడే యనుకూల దంపతుల కెడబాటు గలుగజేసితినో! నేడు దైవము నాకీగతి పట్టించెను...... .

దైవమా, నే పుట్టకున్న నాజనకునికిట్టి కష్టము రాకుండునుగదా!...చక్రధరుడెంత గుందుచున్నాడో?....

శరణాగత వత్సలా! నిన్నే శరణుజొచ్చిన దానను, నీట ముంచినను పాలముంచినను నీదే భారము. ఇదే నీకు వేయి నమస్కారములు. ద్రౌపదీమాన రక్షకా! నా మానము గాపాడుము...."

ఈవిధముగ తిలోత్తమ ప్రార్థనము జేయుచుండెను. ఇంతలో పాదుషా యామెను జూడవచ్చు చున్నాడను వర్తమాన మరుదెంచెను. ఆ వార్త యామెకు గొడ్డలి పెట్టువంటి దయ్యెను. ఆమె మూర్ఛిల్లెను.

## ౧౨

ఔరంగజేబు రాజ్యములో నెవరెంత చిన్నతప్పుజేసిన కారాగార వాసము తప్పదు. ఏతప్పునకైన శిక్ష విధించుటయు ఆ శిక్ష

కాలానంతరము కారాగారమునుండి విముక్తదలయగుటయు పాదుషా రాజ్యమున ఆచారములేదు. ఏతప్పునకైనను విచారణయేలేదు. ఇంక విడుదల యేముండును? ప్రాణములతో ఖైదునుండి బయట పడిన వారరుదు.

ఔరంగజేబు చెఱసాలలో వేయిమందికి తక్కువ యెప్పుడు నుండెడివారుగారు. అతని కందఱును సమానులే! చెఱసాలకేగు నాడే బందీలు తమ తమ భార్యా పుత్రాదులకు జెప్పవలసిన మాటలు చెప్పి మఱిఖైదునందు ప్రవేశించెదరు. ఖైదీలెవరయిన బయటబడిన వారు పునర్జన్మమెత్తినటులనే యెంచుకొనవలెను.

ఆకారాగృహముననే మాధవశర్మయుగలడు. అతనివయస్సు ముదిరిపోయెను. అందువలననే అతడు గోలకొండ తానీషా కోశాగారాధి పత్యమునుండి విరమించెను. అతడెఱిగిచేసిన పాపకార్య మొక్కటియునులేదు. తిలోత్తమ యతని కొమార్తె యయినందు వలననే యాతడు కారాగృహవాసము జేయవలసి వచ్చెను.

అతడా కారాగృహమున ప్రాణావశిష్టుడై యున్నాడు. ఏక్షణమైన నసువుల బాయవచ్చును. అతని యోగ్యతకు కారాగారాధిపతి కొంత ప్రసన్నుడయ్యెను. ఆచెఱసాలలో నత డిటు నటు నడయాడుచు "హా దైవమా! నేనే పాపము జేసితిని? నాకిటు వంటి శిక్ష విధించినావు!.........బ్రతికి బయటపడి ఔరంగజేబుమీద పగదీర్చి కొందునా? అటువంటి భాగ్యమీ జన్మలో నాకు గలదా?.... ఆహా! అంతయదృష్టము నాకెక్కడిది?........తిలోత్తమ యాతని నొల్లలేదట........కావున నన్ను వారములోజుల నురిదీయించునట! ఔరంగజేబా! కానిమ్ము, గోలకొండను చక్రధరాదు లుండగ నీయాటలు సాగునా?........ఏమో!........వారల కీవిషయము

దెలియునో తెలియదో!....అయినను ఔరంగజేబా! నీవు ప్రతిఫల మనుభవించక తప్పదు..!........

మాధవశర్మ తనస్థితికై కుందుటలేదు. తన ప్రాణముకన్న నెక్కుడైన తన కుమార్తె యెట్లు కాలముగడపుచున్నదో యనియే మాధవశర్మ యహోరాత్రములు చింతించు చుండెను.

పాదుషా నామె వరింపదని యతడెరుగును. ఆమె ప్రాణమునైన విడువ సిద్ధపడునని అతనికి దెలియును. చిన్ననాటనుండి తన యరచేతులలో నునిచికొని పెంచిన కన్నకడుపునుబాసి యాతడా కారాగృహమున నుండజాలకుండెను. అతడు తన యిష్టదైవముల బ్రార్థించసాగెను. కాని యాతనికా చెఱవదలిపోవు భాగ్యము చూపు మేరలో అగుపించ దాయెను.

౧౩

భాస్కరు డపరాంబుధి గుంకెను. చీకటి దట్టముగ నల్లడల గ్రమ్ముకొనెను. ఆసమయమున ఆగ్రా నగరమున తిలోత్తమ యున్న యంతఃపుర సౌధమును భద్రముగ నొక్క సిపాయి మాత్రమే పహరా యిచ్చుచుండెను. తక్కిన వారలందఱు నిద్రాసక్తులై పండుకొనిరి. అవసరమైనయెడల పహరా యిచ్చుచున్న సిపాయి తక్కిన వారిని నిద్రనుండి మేల్కొలుపుట మామూలు.

ఆసమయమున నచ్చట క్రిమికీటకాది సందడితప్ప మరి యొక ధ్వని వినవచ్చుటలేదు. సౌధమున దీపకళికా సహస్రముచే

పట్టపగలుగ నుండెను. అర్ధరాత్రమైనది. తిలోత్తమ మూర్ఛదేరిన తరువాత శీతలోపచారములకై నియమితలయిన దాసీజనము యెక్కడి వారక్కడ నిద్రాపరవశులై పోయిరి. తిలోత్తమకు మాత్రము నిద్దురపట్టలేదు. ఆమె శయనించియేయున్నది. భవిష్యత్తును గురించి యామె తీవ్రముగ యోజించు చుండెను.

ఆ చిమ్మచీకటిలో నా సౌధము యెట్టయెదుట ఏకనాధుడు నల్లని ముసుగువైచుకొని చీకటితో నేకీభవించి నిలుచుండి సౌధము లోపలికి తీవ్రదృష్టుల బరపెను. ఆయన దృష్టి యమోఘము. తిలోత్తమ యేమూల నేశయ్యమీద పవ్వళించినదో యాతనికి దృష్టి గోచరమయ్యెను. మెల్లగ తన బొంతలోనున్న వింటిని దీసెను. దానిని యెక్కుబెట్టెను. ఆవిల్లున సంధించిన శరము వాయువేగముతో వెళ్లి తిలోత్తమ పాదములపై బడెను.

శరమును వదలినవెంటనే ఏకనాధుడచ్చటినుండి యంతర్ధానమయ్యెను. తిలోత్తమ పరాయత్త చిత్తయైయుండగ నాశరము ఆమె పాదముల సమీపమున వ్రాలెను. ఆమె మొదట నిర్ఘాంతపోయెను. క్షణలేశములో ధైర్యము తెచ్చికొని లేచి యాశరమును గైకొని పరిశీలించ సాగెను. ఆశరమున కొక చిన్న పొట్లమువంటిది కట్టబడి యుండెను. ఆమె దానిని విప్పెను. అదియొక కమ్మయని గ్రహించెను.

తనయా, తిలోత్తమా!

నీప్రియుడు చక్రధరుడు క్షేమముగనె యున్నవాడు. ఎల్లప్పుడును నిన్నుగురించియే ధ్యానము చేయుచున్నాడు. ఇపుడు నీవున్న ప్రదేశమునుండి తప్పించుటకు హరి హరాదులకైన శక్యముగాదు. ఫకీరువేషముతో లోనికిరావచ్చునని పుట్టెడాశతో నేను గోలకొండ

నుండి యరుదెంచితిని. కాని నా ప్రయత్నము వ్యర్థమయ్యెను. అందువలన నీయుపాయ మాలోచించి నీలేఖ నీవిధము నంపుచున్నాను.

నీవొక సాహసకార్య మొనరింపవలెను. నీవు ధీరచిత్తవని యెఱుగుదును. నిన్నీ చెఱనుండి తప్పించుటకు నన్ను నిన్ను పుట్టించిన బ్రహ్మకైన తరముగాదు. ఇందుతోడ నొక యౌషధ మంపి యున్నాను. దానిని బహు కష్టపడి సంపాదించితిని. ఆయౌషధమును నీటగలిపి త్రాగినంతనె శవచందమున ఉచ్ఛ్వాస నిశ్వాసము లాగిపోయినట్లు చూపఱులకు గనబడును. నీవు శవము చందమున నుందువు. పాదుషా వైద్యులుగూడ నీవు బ్రతికియేయున్నటుల గనిపెట్టజాలరు. నీవు హిందూ కన్యవు గావున పాదుషా నిన్ను తన రాణులలో హిందూకాంతయైన ఉదయపురి వశమున నీ యపరకర్మలకై పంపును. ఉదయపురితో కట్టుదిట్టములు జేయుదును. మరియొక మందుచేత నిన్ను పునర్జీవితను చేసెదను. ఇందుల కెంత మాత్రమును భయపడవలదు. నామాట నీవు విశ్వసించవచ్చును.

ఇంతియెకాదు. నీతండ్రి మాధవశర్మను చెఱనుండి విడిపింపవలయును. అందుల కొక్కటియే యుపాయముగలదు. నీవెట్లయినను ఔరంగజేబు యంగుళీయకమును గ్రహించవలయును. నీవు కొంచెము సుముఖత గనబఱచిన ఔరంగజేబు నీవు కావలయుననునెల్లయు నీచేతనుంచును. ఇంతకన్న నేమియు నీసందర్భమున వ్రాయజాలను.

రేపు మరల నీసమయముననె నీసౌధాగ్ర భాగమున నిలచి యుందును. సౌధమున దీపిక యెదుట నీవు నిలుచుండి తూర్పు

వైపునకు ఆయుంగరమును యీశరమునకుగట్టి నీబాహుబలమును కొలదియు బయటకు పడవేయుము. అద్దానిని నేను పదిలముగ నందుకొనగలను.

ఇతర విషయములు సమక్షమున సంభాషింతము.

ఇట్లు,
గోలకొండ అమాత్యుడు,
ఏకనాధుడు.

ఈ యుత్తరము తిలోత్తమ చదువుకొనెను. ఆమె సంత సమునకు పారము లేకపోయెను,

౧౪

ఏకనాధుడు తెల్లవారు నప్పటికి పాదుషా ముద్రికను గైకొని ఢిల్లీనగరములో కారాగృహాధిపతి యొద్దకు జేరెను. అతనికి ఏక నాధు డెవరో తెలియలేదు. అయినను ఔరంగజేబు అంగుళీయక మును పోల్చగలిగెను. కాని ఏదియో యనుమానము కారాగృహాధి పతికి గలిగెను. ఏకనాధుడా సంగతిని గమనించి అతనికి నమ్మకము బుట్టునటుల "ఔరంగజేబు పాదుషా యత్యంతము ప్రేమించిన తిలోత్తమయను గోలకొండ కన్యకు నేను మేనమామను. తిలోత్తమ కేదియో వైద్యులు కనిపెట్టజాలని జబ్బుచేసినది. అది మనోవ్యాధి యని చివరకు వైద్యులు నిశ్చయించిరి. అందువలన యామెతండ్రి మాధవశర్మ యామెకడకువచ్చిన యామెవ్యాధి నివారించునని

పాదుషా నిశ్చయించెను. అందులకై నన్నిటకు బంపెను. నమ్మక మునకై నీయంగుళీయకము నిచ్చెను. ఈ నాటి సాయంసమయము నకు శర్మను ఆగ్రా నగరమునకు జేర్పింపుమని పాదుషా గట్టికట్టడి చేసినాడు. ఇక నీయిష్టము" అని చెప్పెను.

కా రా గృ హా ధి ప తి

అయ్యా. మీరు చెప్పునదంతయు సత్యమే కావచ్చును. కాని పాదుషావా రుత్తరువీయకుండ నీవిధముగ నుంగరమిచ్చి తమ్ము బంపుటకు కారణమేమయి యుండునాయని యోజించుచున్నాను.

ఏ క నా థు డు

అట్టులడుగుడు........పాదుషావారు గోలకొండ దండయాత్ర కీదిన ముననే యరుగదలచినారు. వా రాప్రయాణ సన్నాహములోనుండి త్వరగ మాధవశర్మను గొనితెచ్చుటకై యీవిధముగ వారుచేసినారు. మాధవశర్మను మీరు విడిపించినను విడిపింపకపోయినను నాకేమియు నష్టములేదు........ఈ విషయములో మీరు దూరి మాలోచించుట యుత్తమమని నాసలహా........

కారా గృహాధిపతి యాలోచించుకొనెను, అతనికి గత్యంత రము దోచక చివరకు మాధవశర్మను విడుదలచేయుటకే నిశ్చయించు కొనెను.

* * *

మాధవశర్మయు ఏకనాధుడును ఆగ్రా నగరము జేరిరి. పాదుషావారు గోలకొండ దండయాత్రకు గడచిన యర్ధరాత్ర మప్పుడు బయలువెడలి పోయినట్లు తెలియవచ్చెను.

తిలోత్తమ సమాచారము వారికిజెప్పు వారొకరును లేక పోయిరి. వా రాలోచించి యాలోచించి చివరకు రాజాంతఃపురముసకు జని యచట యంతఃపుర సంరక్షకుని దర్శనముజేసిరి.

"అయ్యా, మేము హిందూవైద్యులము. మా నివాసస్థలము వారణాసి. మమ్ములనొక కన్యకామణికి ఔషధ సేవజేయుటకు పాదుషావారు రమ్మని వర్తమాన మంపిరి. వారిదర్శనార్థము వచ్చినారము" అని ఏకనాథుడు చెప్పెను.

అంతఃపుర సంరక్షకుడు

మీ రభాగ్యులు, రాత్రియే ఇచ్చటి వైద్యులామె ఏదియోవిషగుటికను మ్రింగినట్టుల విశ్చయించి తగిన ఔషధసేవజేసిరి. అర్థరాత్రమగునప్పటికి యామె యూపిరిగొనెను. ఆమె కేయపాయ ముండదని గూడ వైద్యులు నిశ్చయించిరి. అందువలన ఆమెను వెంటదీసికొని పాదుషావారు గోలకొండ దండయాత్రకు బయలువెడలి పోయినారు.

ఈమాటలు వారిపాలిటి యశనిపాతము లయ్యెను. ఎట్లో చిత్తము చిక్కబట్టి వారిచ్చటనుండి వెడలిపోయిరి.

౧౫

ఔరంగజేబు గోలకొండకు దండయాత్రకై పోవుచున్నటుల బహిరంగముగ బ్రకటించలేదు. గోలకొండ కనతిదూరమున గుల్బర్గాయను ప్రదేశముగలదు. అచ్చట నొక ముసల్మాన్ మహాత్ముని సమాధిగలదు. ఆ సమాధిని ప్రతివత్సరమును ముసల్మాను మతావలంబులు దర్శించుట యాచారము. ఆ గోరీని దర్శించుటకై తాను సపరివారముగ బయలుదేరినట్టుల ఔరంగజేబు బహిరంగముగ బ్రకటించెను. పైగ తానీషానుకూడ తన దర్శనము జేయుటకును

గుల్బర్గాయందలి సమాధిని సందర్శించుటకును ఔరంగజేబు యాహ్వానించెను.

తానీషా ఔరంగజేబును విశ్వసించలేక పోయెను. కాని గుల్బర్గాకు పోకున్నయెడల అదియె సాకుగగొని ఔరంగజేబు గోలకొండమీద పడవచ్చును. అందువలన చివరకు తానీషా మదనపంతును కొద్ది పరివారమును వెంటనిడుకొని ఔరంగజేబు దర్శనార్థము గుల్బర్గాకు పయనమయ్యెను.

గోలకొండ నగరమింకను ఏకనాధుడు జేరలేదు. అందువలన నగర రక్షణాధికారమంతయు చక్రధరున కప్పగించెను. చక్రధరునితోపాటు ముసల్మాను సేనల నధ్యక్షుడైన మీర్జులాంకు యాపత్సేనాధిపత్యమిచ్చెను. ఇట్లు చేసినను తనకు నగర రక్షణాధికారమీయలేదని మీర్జులాం కినుక వహించెను.

వేగులవారివలన ఏక్షణమున కాక్షణమున గోలకొండ వార్తలు ఔరంగజేబు యెప్పటి కప్పుడు తెలుసుకొను చుండెను. మీర్జులాం ఔరంగజేబు పక్షము వహించినయెడల గోలకొండ రాజ్యమున కాతని నవాబుగ జేయుటకు నిశ్చయించెను. ఈవిధముగ రహస్యముగ నొడంబడికగూడ జరిగెను. ఈయుదంత మెవరికిని దెలియదు.

గుల్బర్గాలో తానీషాయు, పాదుషాయు మహాత్ముని గోరిని దర్శించునంత సేపును పరమమిత్రులవలె ప్రవర్తించిరి. నాటిరాత్రి పాదుషాను తానీషా విందునకు బిలచెను. ఒకవంక రాత్రి సమయమున వారుభయులు విందులారగించుచుండిరి, హఠాత్తుగ ఔరంగజేబు సేనలు తానీషా సేనలమీద పడెను. తానీషా కొద్దిసేనా

సమూహము ఔరంగజేబు సేనలకు తాళజాలక గోలకొండకు పలాయన ప్రయత్నము చేయసాగెను.

అప్పటికే ఆ యర్ధరాత్రమున ఔరంగజేబు సేనలో కొంత భాగము గోలకొండను ముట్టడించెను. గృహాభిముఖమైన సేనలు మార్గమధ్యముననె అడ్డగింపబడెను. ఒకటి రెండు గంటలలో నెక్కడివారక్కడ బంధీకృతులయిరి. తెల్లవారు నప్పటికి ఔరంగజేబు జయభేరి మ్రోగసాగెను. గోలకొండ దుర్గమున ఔరంగజేబు పతాక మెగురజొచ్చెను.

౧౬

మార్తాండుడు క్షణక్షణమున ప్రచండుడగు చుండెను. పటకుటీరములోనున్న తిలోత్తమకు నాకోలాహలమునకు గారణమేమియో తెలియలేదు. ఎవరినైన ప్రశ్నించి తెలిసికొందమన్న నౌక్కరును కానరారైరి. ఆమె క్షణమొక యుగముగ గడపసాగెను.

జయమందుభులు దిక్కులు పిక్కటిల్లుచున్నవి. ఆమహాసంరంభ సమయమున పాదుషా యామెనుజూచుటకై వచ్చుచున్నాడను వర్తమాన మరుదెంచెను. ఆమె పై ప్రాణములు పైననే పోయినవి. ఏకనాథు డేమయిపోయెనో ఆమెకు దెలియదు. ఇక తండ్రి సంగతి యంతకు మునుపె తెలియదు. ఏకనాథుని బోధననుసరించి నేటిదనుక యామెకృత్రిమమును ఔరంగజేబు యెడల ప్రకటించెను. ఇకనామె ఆశలన్నియు నిరాశలయ్యెను. గుల్బర్గా

యంత సమీప ప్రదేశమున నున్నను గోలకొండనుంచి చివరకు చక్రధరుడి దగ్గరనుండియైనను యామెకు వర్తమానము లేక పోయెను.

పాదుషా యామెను జూడవచ్చులోపల పరిచారిక లొక్కొ-క్కరే అచటికి రాసాగిరి. ఆమెయెట్టులో ధైర్యము వహించి కొంత యనుకూలముగనున్న యొక పరిచారికను జేరబిలచెను. ఆమె సహజ వినయవిధేయతలతో నామెను సమీపించి "ఆజ్ఞ ఏమ"ని ప్రశ్నించెను.

తిలోత్తమ

తెల్లవారు ఝామునుండియు ఎందులకా దుంధుభి లావిధముగ మోగుచున్నవి? ఎందులకింత కోలాహలము?

పరిచారిక

పాదుషావారు జయించినారు.

తిలోత్తమ

ఏమి జయించినారు?

పరిచారిక

పాదుషావారు రాత్రి గోలకొండను ముట్టడించినారు. దుర్గముబట్టె పడిపోయెను. తానీషా యిప్పుడు ఖైదీ.

తిలోత్తమ

తానీషా మంత్రు లేమయిరో?

పరిచారిక

నాకు దెలియదు.

తిలోత్తమ

చక్రధరు డేమయ్యెనో..

పరిచారిక

చక్రధరు డెవ్వరు?

తిలోత్తమ

నీకు తెలియదుగాబోలు! ఆతడు గోలకొండ సేనాధ్యక్షుడు.........

పరిచారిక

అతనిగతి యేమయ్యెనో నాకుదెలియదు.

సంభాషణ ముగియు నంతలోనే పాదుషావా రాపటకుటీరమున ప్రవేశించిరి. దాసదాసీజన మక్కడనుండి అటునిటు దప్పుకొనిరి.

తిలోత్తమ యిక కపటముగ బ్రవర్తించలేక పోయెను. ఎంతకాల మొకవ్యక్తి—అందులో స్త్రీ కపటముగ బ్రవర్తించగలదు? అంతలో నామెముఖ మెఱ్ఱబడి పోయెను. నేత్రములంతలోన కోకపుష్పములవలె నయ్యెను. పాదుషా దర్శనమయినంతనే యామె క్రోధావేశమునకు మేరలేక పోయెను. పాదుషా ఏమియో నడుగబోవుచుండెను. ఆమెదేహము చలించుచుండెను. నోటయు దడబడుచు "చక్రధరుడేమయినాడో ముందుగ దెలుపుము." అని ప్రశ్నించెను.

ఔరంగజేబు సగర్వముతో "ఆ ముసల్మాను ద్వేషి యీయుదయమే చిత్రవధ యయ్యెను. అతనిని ఇంతింత ముక్కలుగ నరికి కాకులకు, గద్దలకును వేయుమని యాజ్ఞాపించితిని" అనెను.

పాదుషా వాక్యమింకను పూర్తిచేయనే లేదు. తిలోత్తమ కట్టెవలె నేలకొరిగెను. అంతియె. నాటికి నేటికిని అంతియె.

* * *

ఔరంగజేబు పాదుషా చాలదూర మాలోచించ సాగెను. ఆతడు జీవితములో తిలోత్తమను ప్రేమించినంతగ నేయువతిని ప్రేమించి యెరుగడు. ఆయన ప్రేమయంతయు బూడిదెలో పోసిన నెయ్యి చందమయ్యెను.

గోలకొండనుండి ఔరంగజేబు ఢిల్లీకి మరలిపోవు లోపలనే యాతని దృష్టియంతయు మారిపోయెను. నాటినుండియు ఔరంగజేబు పాదుషా విరక్తుడయ్యెను.

స్వాములవు రిన్యకామినుల సద్గుణ గౌరవముల్ నుతించుచుఁ
వెరియలు మోపునట్టి చెడునిందలు బాపజరించి, సత్యభా
మ కెలమిగూర్చినట్టి పరమాత్మకు తాండవ కృష్ణమూర్త్తి కి
చ్చిరప్రతి భవాబ్ధిదాపెదను చింతయ నందియు మందులేదికఁ॥

అది ఈస్టిండియా కంపెని ప్రారంభదశ. ఆ కంపెని ఏజంట్లు ఇండియాలో తమ వర్తక ప్రదేశములను బలపరచుకొనుటకై ఇంగ్లాండు దేశములో సేనలను పోగు చేయుచుండిరి.

అట్టియెడ హిందూదేశమునుండి తిరిగి వచ్చిన పీటాబౌర్గను నొక దలారి స్వలాభమునకై స్కాటులాండు దేశమును ఈస్టిండియా కంపెనివారి సేనలో జేర్పింపనెంచి హిందూదేశము చిత్రగర్భయనియు, ఇసుకతిన్నెలలో బంగారము దొరకుననియు, యెంతటి దరిద్రుడైనను సంవత్సరములో కుబేరుడు కావచ్చుననియు ఉత్తూటలాగు ఉదంతముల జెప్పుచు స్కాటు యువకుల హిందూదేశమునకుపోవు కోరిక నీరిక లెత్తించుచుండెను. అతని మాటల నాలకించిన పిచ్చబట్టి కెట్టులైన హిందూదేశమును చేరిగి అతిస్వల్ప కాలములో కైప్పవతె నయిదారు లక్షలరూపాయ లార్జించి స్వదేశము నకు రావలయునను కోర్కె ప్రబలమయ్యెను.

రిచ్చర్డు చరిత్రము కొంత చిత్రమైనదే! రిచ్చర్డు జిలియా యను యువతికి జన్మించెను. జిలియా ఒకానొక యువకునకు స్నేహమయ్యెను. ఆ స్నేహము తుదకు మోహముగ పరిణమించి నది. వివాహముగాకుండనే యామె యాతనికి వశ్యయైపోయెను. కొలది రోజులు గతించు నప్పటికే జిలియా గర్భవతి యయ్యెను. ఆమె గర్భవతియైన తరువాత ఇదిగో పరిణయమాడెదను, అదిగో పరిణయమాడెదను అనిఆయువకుడు పొద్దుపుచ్చి చివరకుజిలియా పట్టుబట్టగ జిలియాను వెంటబెట్టుకొని ఎడింబరానగరమున కాయువ కుడు పయన మయ్యెను. త్రోవలోనే జిలియాకు నెప్పులువచ్చెను. అంతట నాయువకుడు జిలియాను డాక్టరు గ్రే యను ప్రసిద్ధ వైద్యుని యొద్దకు గొంపోయి యచ్చట నామె ప్రసవించుటకు దిగవిడచి మరల నొకమాసములో వత్తునని వారలకు నమ్మజెప్పి వెడలి పోయెను. ఆయువకుడు మరల నెన్నడును రాలేదు.

జిలియా వృత్తాంతమంతయు డాక్టరు గ్రే తెలిసికొనెను. డాక్టరుకు బిడ్డలులేరు. అందువలన నాబిడ్డను డాక్టరు గ్రేయే సాక దలచుకొనెను. జిలియా అందుల కంగీకరించి శిశువును డాక్టరు కిచ్చి వెడలిపోయెను. ఆశిశువు శుక్లపక్ష చంద్రునివలె డాక్టరు గ్రే యింట దిన దిన ప్రవర్ధమానుడగు చుండెను. ఆశిశువు పుట్టిన రెండు సంవత్సరములకు డాక్టరు గ్రేకు భగవదనుగ్రహమువలన నొక శిశువు జన్మించెను. ఆ శిశువును ప్రసవించిన కొలది దినము లకే డాక్టరు గ్రే సతి స్వర్గస్థురా లయ్యెను.

రిచ్చర్డు పెంపుడు తండ్రి మనోగతము ననుసరించి వైద్య విద్యాభ్యాసము చేయసాగెను. రిచ్చర్డుకు వైద్యకళాశాలలో హాస్టిలేన్ అను నతడు సహాధ్యాయి. అతడు రిచ్చర్డుకన్న నెన్నిమడుగులో

యోగ్యుడు. ఆయువకుడు డాక్టరు గ్రే కొమార్తె మీనాగ్రేను ప్రేమించెను. మీనాగ్రేను డాక్టరు గ్రే హార్టులేన్‌కిచ్చి వివాహము జేయుట కిష్టపడెను. కాని మీనాగ్రే రిచ్చర్డునే విపరీతముగ ప్రేమించెను. అందువలన రిచ్చర్డునే పరిణయమాడ సంకల్పించు కొనెను. అంతటితో హార్టులేను భగ్నాశుడై స్వదేశములోనైన నుండలేక ఇండియాకు వలసపోయెను.

మీనాగ్రే రిచ్చర్డును వివాహమాడుటకు తండ్రి యిష్టపడలేదు. తానుమాడ ధనవంతుడయినయెడల డాక్టరుగ్రే మీనాగ్రేనుతనకిచ్చి వివాహము చేయునని నిశ్చయించుకొనెను. అట్లు కాంచనముపై ప్రేమ రిచ్చర్డుకు మక్కువమయ్యెను. రోజులు గతించిన కొలదియు గ్రే మీద కన్న నతని దృష్టి యంతయు ధనముమీదికి మరలసాగెను.

రిచ్చర్డు ఈస్టిండియా కంపెనివారి కొలువులో జేర నిశ్చయించుకొని యాసంగతి డాక్టరు గ్రేతో జెప్పెను. ఆయన హిందూదేశ పరిస్థితుల భయంకర రూపమును రిచ్చర్డుకు వివరించెను. కాని ఆ మొండి యువకు డామాటలను పెడచెవిని బెట్టెను.

మీనాగ్రే అతనితో నేకాంతముగ "నా తండ్రి వృద్ధుడైనాడు. ఇంకెంతకాలమో బ్రతుకజాలడు. ఆయన తదనంతర మాయాస్తియంతయు మనదే! దానితో మనము హాయిగ కాలము గడపవచ్చును. ధనాశా పిశాచ మావరించి యేల నానా కష్టముల పాలయ్యెదవు?" అని సలహా జెప్పెను.

"ఒక వత్సరములో నపారధనార్జనముచేసి వచ్చెదను. నామాట నమ్ముము. నామీద నీకు నిజముగ ప్రేమయున్నయెడల నంతవరకు వేచియుండుము. లేకున్న మరియొకనిని పెండ్లియాడి సుఖింపుము...... నేను మాత్రము రత్నగర్భమైన హిందూదేశమునకు

బోకుండ నుండజాలను." అని అతికటువుగ సమాధానము జెప్పెను. మీనాగ్రే యువతీసహజమైన నిస్సహాయతతో నూరకుండెను. అచిరకాలములో రిచ్చర్డు యీస్టిండియా కంపెనివారి కొలువులో జేరుటకై ఇండియాకు పయనమయ్యెను.

౨

రిచ్చర్డు మద్రాసులో ఈస్టిండియా కంపెనివారి కొలువు జేయసాగినాడు. రిచ్చర్డు తరుణుడు: బ్రహ్మచారి. నెలతిరుగునప్పటికి అతని జేబులనిండ ధనము గనపడసాగెను. మద్రాసు కావలసినమంది ప్రాచ్యపాశ్చాత్య యువతులు గలరు. అచిరకాలములో నతడు మదిరా మదవతీ లోలుడయ్యెను. రిచ్చర్డు మహోన్నతపథము నందుటకు బదులు రోజు రోజుకు పాపకూపమును నగాధమునకు క్రమముగ దిగుచుండెను.

ఒకనాడు రిచ్చర్డు మదిరాపానమత్తుడై యధికారియెదుట నొడలు తెలియక నవిధేయతతో ప్రవర్తించెను. అంతటితో పోక యతడు పిచ్చిపిచ్చి మాటల నాయధికారి నుద్దేశించి కూయసాగెను. అంతట యధికారి రోషోగ్రుడై "అమ్మకు, అబ్బకు బుట్టని వాడికి గూడ యీ పెంకెలెందుకు? నీయవ్వా, రండాసుతుడా" అని మందలించెను. అందుకు రిచ్చర్డు ఉగ్రుడై పిస్తోలుతో నాయధికారిని హఠాత్తుగ గాల్చివైచెను. ఆచప్పుడుతో నతనికి తెలివివచ్చెను. ఇక నక్కడ నొక్కక్షణలేశ మున్నయెడల తనకు ఉరిశిక్ష తప్పదని రిచ్చర్డు అచ్చటనుండి యెవరికి దెలియకుండ పారిపోయెను.

ఆ రోజులలో హైదరాలి తన తెలివితేటలతో మైసూరుకు నవాబయ్యెను. ఆయన తన సైన్యములో పాశ్చాత్యులకు ప్రాముఖ్యస్థాన మిచ్చుచుండెను. రిచ్చర్డు అతి సులువుగ హైదరాలీ సేనలో నొక సామాన్య భటుడుగ ప్రవేశించెను. కొద్దికాలములోనే రిచ్చర్డు హైదరాలీ పటాలములో కొద్దిసైన్యముకు కెప్టెన్ పదవి సంపాదింప గలిగెను.

రిచ్చర్డు అంత శీఘ్రకాలములో కెప్టెన్ పదవి సంపాదించుట కొక కారణము గలదు. హైదరాలి గూఢచారులలో స్త్రీలును, పురుషులును గలరు. స్త్రీలలో సకియాబేగమను యువతిగలదు. నిజమున కామె ముసల్మాను యువతికాదు. ఆమె ఆంగ్లో యిండియన్ జాతి స్త్రీ. కాని హైదరాలి కొలువులో ముసల్మాన్ యువతులను సమ్మోహింప జేయుటకై ముసల్మాన్ వేషము ధరించు చుండెను. ఆమెకును రిచ్చర్డుకును స్నేహమాయెను. ఆమె సిఫారసువలన రిచ్చర్డు హైదరాలి సైన్యములో కెప్టెన్ పదవి సంపాదించ గలిగెను.

౪

హైదరాలీ నవాబు కావేరీతీరమున శ్రీరంగపట్టణమును రాజధానీ నగరముగ జేసికొని హిందూ, ముసల్మాన్ పక్షపాతమావంతయు లేకుండ పరిపాలనము జేయుచుండెను. నవాబు ఉభయమతస్థుల నుభయనేత్రములతో కనిపెట్టుచుండెడివాడు. అతని పరిపాలనా కాలములో నొక్కపర్యాయమైన హిందు, మహమ్మదీయ

కలహము లుత్పత్తిల్లలేదు. అతడు మశీదులకెట్లు దానధర్మములు జేసెనో అట్లులనే హిందూ దేవాలయములకుగూడ దానధర్మములు చేయుచుండెడివాడు. అతనిరాజ్యము రామరాజ్యమువలె నుండెనన్న నతిశయోక్తిగాదు.

ఆరోజులలో హైదరు పరిపాలనమును మెచ్చుకొనని వారొక తెగవారుగలరు. వారాంగ్లేయులు. హైదరాలి యుచ్ఛదశకు ఫ్రెంచివారు గారకులని చెప్పవచ్చును. అందువలననే హైదరాలీ నబాబుకుగూడ ఇంగ్లీషువారన్న ద్వేషము. కాలము గతించి హైదరాలీ నవాబయిన తరువాత ఫ్రెంచివారైనను ఇంగ్లీషువారైనను యేదేశస్థులయిననుసరే పాశ్చాత్యులను నమ్మగూడదని నిశ్చయించుకొనెను. అందువలననే పాశ్చాత్యులు తన దేశమున నడుగిడుట యనిన నాతనికి తలమంటగ నుండెను. తన అనుమతి పత్రము లేకుండ నెవ్వరైన పాశ్చాత్యులు తనదేశమును ప్రవేశించిన హైదరాలీ సహించెడివాడు కాడు.

హైదరాలీ నవాబు అమాత్యు యథియుయను బ్రాహ్మణులే. ఆయనకు మతపక్షపాతము లేదనుట కిదియే సాక్ష్యము. ప్రధానామాత్యుడు పూర్ణపంతులు అపరచాణక్యుడు, ధర్మపరుడు. ఉత్తమ చారిత్రుడు, విశాలహృదయుడు, వయోవృద్ధు.

నవాబు రెండవ మంత్రి పాపయ్యశర్మ. ఆయన జననీ జనకు లేయుద్దేశ్యముతో నాతనికా నామకరణముజేసిరో, కాని యాతడు మాత్రము సార్థకనాముడుగ ప్రవర్తించెను. పాపయ్యను దివానుగ నియమించినది పూర్ణయ్యయే! కాని పూర్ణయ్యదెంత విశాల హృదయమో పాపయ్యదంత సంకుచితము. వయోవృద్ధుడైన పూర్ణయ్య నింటికిబంపివైచి తననే ప్రధానామాత్యునిగ జేయలేదని పాపయ్య

హైదరుపై నెంతయేని యీర్ష్య వహించెను. ఆయీర్ష్యనంతయు శంకరుడు గరళమును కంఠమున దాచినట్లు పాపయ్య దాచిపెట్టెను. ఎంతయోజించినను ఎన్నివ్యూహముల పన్నినను తాను కృతకృత్యు డగు జాడ పాపయ్యశర్మకు గనిపించలేదు. అతనికి మైసూరు మహా సామ్రాజ్యముకన్న స్వప్రయోజనమే పరమావధి యయ్యెను. పాపయ్యశర్మ హృద్గతవిషయము హైదరునకుగాని పూర్ణయ్యకుగాని దెలియనే తెలియదు. వారావిషయమైన నూహించలేక పోయిరి. వారికేమాత్ర మనుమానము గలిగినను చరిత్రయంతయు మారిపోయి యుండెడిది! అట్లేల జరుగును!

పాపయ్య స్వప్రయోజన పరత్వము ఫలించుటకొరకే పూర్ణ మాయనకు ద్రోహిత మయ్యెను. హైదరునకును అతనిపుత్రుడు టిప్పుకును విరోధము గల్పించుటే కర్తవ్యముగ నిశ్చయించెను. టిప్పుకు రఖియాబేగమన్న కొంచెమిష్టము. అందువలన పాపయ్య శర్మ రఖియాబేగముతో చనవుజేసికొన ప్రారంభించెను. అనతి కాలములోనే తరుచుగ పాపయ్య రఖియాబేగము వీటికి బోవుచు వచ్చుచుండెడివాడు.

రఖియాబేగము రిచ్చర్డు కుంపుడుకత్తెగ మారినదని చెప్ప వచ్చును. రిచ్చర్డు ఆమెచేతిలోని కీలుబొమ్మయయి పోయెను. ఆమె యేమి చెప్పినను జేయుటయే రిచ్చర్డుపని. ఇది యందరకును దెలి సిన విషయమే. ఆమె చాకచక్యమునకే టిప్పుసుల్తాను మెచ్చుకొను చుండెడివాడు.

ఒకనాడు పాపయ్య యేదియో రాచకార్యమును జక్కబెట్టు వానివలె రఖియాబేగము యింటికేగెను. ఆసమయమున రిచ్చర్డుగూడ నక్కడగలడు. పాపయ్య యేలనో అతిదీనవదనముతో నక్కడికి

ప్రవేశించెను. వారుభయు లుచితమర్యాదతో నాతని నాహ్వానించిరి. ఆయనను వారు కుశల ప్రశ్నలను చేసిరి. అంతట పాపయ్యశర్మ "మనమేమిచేసినను ఎన్నిదినములు చేసినను సేవకావృత్తి సేవకావృత్తియే! ఏనాడు ప్రభువుల కాగ్రహము వచ్చునో ఆనాడు మన సేవకు నీరు వదలవలయును............ అస్మదాదుల సంగతి యట్లుండనిండు. మీబోటి ప్రజ్ఞావంతు లిట్లూడిగము సేయుటకు గారణమేమియో యూహించ లేకుండ నున్నాను?" అని వారిని ప్రశ్నించెను.

"మంత్రి పుంగవా! తమకు దెలియని దేమున్నది; తమ యనుగ్రహ మేనాడుకలుగునో యానాడు రిచ్చర్డు టిఖియాబేగములు రాజును, రాణియు కాగలరని మాకును తెలియును." అని టిఖియా బేగము చెప్పెను. రిచ్చర్డు టిఖియాబేగము మాటలనందుకొని "దేవా నాకును యీయూడిగముతో ప్రాణము విసుగెత్తినది. తమ యనుగ్రహ మెప్పుడు వచ్చునాయని నిరీక్షించుచున్నవాడను. నాసైన్యాధిపత్య చాకచక్యము తామెఱుగనిదికాదు. తమ ఆజ్ఞలకై యింతకాలమును యెదురుచూచు చుంటిని. ఇక తమయనుగ్రహము" అని వినయముట్టిపడ పలికెను.

"ఇందులో నాయనుగ్రహమేమియును లేదు. టిఖియాబేగం తలచుకొనిన యీ మైసూరు రాజ్యములో చాలభాగ మామెది కాగలదు."

"అదెట్లు? అదెట్లు!" అని ఒక్కసారిగ టిఖియా, రిచ్చర్డులు ప్రశ్నించిరి.

"అయిన వినుడు. టిఖియా! టిప్పు సంగతంతయు నీకు దెలియును గదా!"

"కొంతవరకు"

"చాలును. తెలిసినంతవరకు చాలును. ఇప్పుడాపె దేశ్వేత యువతియు దొరకక బాధపడుచున్న వాడటనే!"

రఖియా నవ్వుచు "నిజమే హైదరు చండశాసనము వంటిది."

"నీవు తలచిన యదియంత దుస్తరమా!"

"కాదు. కాదు."

"ఇక నెవతయయిన శ్వేతయువతిని జూడుము. తక్కిన దంతయు నేను చక్కబెట్టెదను."

"అందుకు ప్రతిఫలము."

"మీ సంఘయులకును చెరియొక ఏడూళ్ళును."

"నిజముగనేనా?"

"గాయత్రి సాక్షిగ"

౪

ఈస్టిండియా కంపెనీవారితో రహస్యముగ పాపయ్యశాస్త్రి యాలోచనలు చేయుచుండెను. కంపెనీవారి దృష్టియంతయు మైసూరు మహారాజ్యముమీదనే కలదు. వారు పాపయ్యశాస్త్రి రాయభారమును గురించి తీవ్రముగ నాలోచించసాగిరి.

ఇటు రఖియాబేగము కేడూళ్ళయాశ రోజు రోజుకు హెచ్చ సాగెను. ఆమె చూచినంతలో టిప్పుసుల్తానును వ్యామోహపెట్ట

గల శ్వేతాంగన కనబడలేదు. ఆమె యాలోచించగ నాలోచించగ రిచ్చర్డు ప్రియురాలు మీనాగ్రే చిత్తరువు మనోదృష్టి గోచరమయ్యెను. వెంటనే రిచ్చర్డు దగ్గిరకువెడలి "మిత్రుడా—నాదయవలన నీకీ యుద్యోగము ప్రాప్తించెను. లేకున్న నీపాటికి కూటికి గుడ్డకు మొగమువాచి చనిపోవలసిన వాడవుగదా!............మున్నొకతటి మాటల సందర్భమున నీవు మున్నువలచిన మీనాగ్రే ఫొటోను నాకగపఱచి యుంటివి. నీవిప్పుడా యువతి నిక్కడకు బిలిపించ వలయును.

"ఎందులకు?"

"నీవు ఏడూళ్ళను నేను ఏడూళ్ళను సంపాదించు కొనుటకు!"

"అదెట్లు?"

"చెప్పెదను........నీవు నిజముగ నన్ను ప్రేమించు చున్నావా?"

"ఆ! సందేహమేల?"

"అట్లయిన నీవు నన్నెప్పుడు పరిణయమాడెదవు?"

"మనము చెరియొక ఏడూళ్లను సంపాదించిన వెంటనే!"

అట్లయిన ముందుగ మీనాగ్రేను నీవు రప్పింపుము, అందుకవసరమైన ధనమునంతను నేను సమకూర్పగలను.

"సరియే—అట్లే చేసెదను." కాని ఆమెతో నవసరమేమి?

"ఆమె చిత్తరువునుజూచి టిప్పుసుల్తాను మక్కువగొని నాడు. మనమా యువతిని టిప్పున కప్పగించవలయును. పాపయ్య మంత్రి సలహాయిది."

రిచర్డు ఆలోచించుచు యూరకుండెను.

రఖియా నేత్రములనుండి నిప్పులు గురిపించుచు "నీ కిష్టము లేదా?" యని ప్రశ్నించెను.

రిచ్చర్డు భయపడుచు "ఆమెను రప్పించవచ్చును. అదంత గొప్ప కార్యముకాదు. కాని యామె టిప్పు నంగీకరించునాయను నదే యాలోచనీయాంశము." అని చెప్పెను.

"ఆ సందేహము నీకక్కరలేదు. ఆ పని నేను జూచుకొందును. నీపని ఆమె నిచ్చుటకు బిలిపించుటయే." అనెను.

రిచ్చర్డుకు సరేననక తప్పలేదు. కాని అతని మనస్సంతయు దోలాయమానమయ్యెను. ఒక చెంత రాజ్యాభిలాష మరియొక చెంప తాపలచిన యువతిని త్యజించుట! త్యజించుటేగాదు, మోసగించుట. ఆలోచించసాగెను.

అతడప్పటికె స్త్రీ లోలుడయ్యెను. అతనికి ధనము, అధికారము కావలయును. స్త్రీ యనునది యతనికి చులకనయై పోయినది. ఈ దరిద్రదేశములో యెవరికైనను స్త్రీ యన్న చులకనయే!

చివరకు మీనాగ్రేను వెంటనేపయనమైరమ్మని జాబువ్రాసెను. ప్రయాణమునకు వలయు ధనమునుగూడ రఖియావేగమునుండి పుచ్చుకొని పంపివైచెను.

డాక్టరు గ్రే మరణించెను. మీనాగ్రే యొంటరిపాటు తనమున నుండలేక పోయెను. అట్టి సమయమున రిచ్చర్డు వ్రాసిన జాబును, ధనమును వచ్చినవి. రిచ్చర్డు యింకను ప్రేమవిశ్వాసియేయని ఆమె తలచెను. అతనికొరకై మాతృదేశత్యాగ మొనర్పదలంచెను.

౫

సాయం సమయమున హైదరాలీ నవాబు ఏకాంత గృహమున సతీరత్నముతో మంతనములాడు చుండెను. అప్పుడు న్యాయముకై యర్థించు విపత్సూచక ఘంటానినాదము అతనికి శ్రవణ గోచరమయ్యెను. తక్షణమే యతడు తన యనుంగు చెలితో కేళీవిలాసములను కట్టిపెట్టి తన ప్రాసాదము ముంగిలి భాగమున కరుదెంచెను.

అట వీథిలో సింహద్వారముకడ నొక యంత్యకులస్త్రీ ఘోడు ఘోడున యేడ్చుచుండెను. ఆమెచెంతనే, రక్తసిక్తమైన పాదమునకు కట్టుగట్టియున్న యొక మనుజుడుండెను. ఆ దృశ్యము జూచినతోడనే నేదియో ప్రమాదము వాటిల్లినదని నవాబు నిశ్చయించి ఆ ప్రదేశమునకు బోయెను.

నవాబు దర్శనముకాగనే యాస్త్రీ మొగమెత్తి "ఏలినవారికి ఏమని మనవి చేయగలను. ....మావంటి దీనుల గాపాడదగిన యేలినవారి పుత్రుడే యీదురంతమునకు గారకుడు. నేనేమని చెప్పుకొనవలయునో తెలియకున్నది." అని బిగ్గరగ నేడ్వసాగెను.

పాదములకు దెబ్బతగిలి రక్తసిక్తమై యున్నవాడు స్పృహతప్పి పడిపోయి యున్నాడు.

కరుణార్ద్రహృదయుడైన హైదరు నవాబు సహజగంభీరముగ "ఓ యువతీ! యెందుకేడ్చెదవు? ఏడ్చి ప్రయోజనమేమి? జరిగిన యుదంతమేమియో చెప్పుము" అని ప్రశ్నించెను.

"తమ పుత్రుడు టిప్పుసుల్తాను నేడు నాల్గు గుఱ్ఱముల బండిలో షికారునకై బయలుదేరి నాభర్త——యిడుగో——యీదీనుని కాళ్ళమీదనుండి పోనిచ్చెను."

"అట్లయిన నా పుత్రుడు వీనికాళ్ళమీదుగ బండిని నడప వలయుననియే నడిపెనా?"

"లేదు. నేనట్లనుటలేదు. రహదారియందు, బహుజన సమ్మర్దనముగనున్న రాచబాటను ఆ గుఱ్ఱముల నంతివేగముతో బోనిచ్చెను. జనము కిటకిట లాడుచుండిరి. గుఱ్ఱముల వేగమునకు జనము చెల్లాచెదరైయ్యెను. ఆ సమయమున ప్రక్కనున్న గడ్డి మోపును నెత్తినబెట్టుకొని పోవుచుండిన నాభర్తకాళ్ళమీదుగ గుఱ్ఱములు బండిని లాగివైచెను."

"నీవు చెప్పునదంతయు నిజము కావచ్చును. నీ మొగుడు ముందు వెనుకల నేయేబండ్లు వచ్చుచున్నవో చూడనక్కరలేదా?"

"కాదు, మహారాజా! ఆగుఱ్ఱములను మీ పుత్రుడు స్వాధీన పఱచుకొనలేక పోయెను. లేనియెడల నాపెనిమిటి కీదుర వస్థ ప్రాప్తించి యుండెడిది కాదు ......ఇక నాపెనిమిటి బ్రతుకునో బ్రతుకడో తెలియదు. బ్రతికియుండిన జీవించి యున్నంతకాలము కుంటివాడై యెట్టిదియైన సంపాదింపలేక పోవును. ఇక నాగతియు నా పిల్లలగతియు నేమో తెలియ రాకున్నది."

"నీబాధయు నాపంటియును ఫలము. హైదరుసాబు రాజ్యమున వాటికిని గుడ్డవాని మీరికిని తెలుపలేము. జరిగినదంతయు విచారించెదను. న్యాయముగ నీకుటుంబమున కెంతయుపకారముగ నాపుత్రుడు సొమ్ము చెల్లించవలెనో యంతయు నిచ్చునట్లు గట్టిబ్బడి చేసెదను. కాలయాపనము జేయకుండ నీపెనిమిటిని దవాఖానాకు (ఆసుపత్రికి) జేర్పింపుము." అని హైదరాలీసాబు అప్పటి కున్న సేవకునితో నాగాయములు తగిలినవానిని దవాఖానాకు జేర్పు డని యాజ్ఞాపించి లోనికి వెడలిపోయెను.

ఇప్పుడు పాపయ్యశర్మ యదనుగనిపెట్టెను. నవాబు దర్శనము జేసెను. నవాబు తన కుమారుని దుందుడుకు తనమునకు జింతాక్రాంతుడై యుండెను. పాపయ్య యేమియు నెఱుగని వానివలె నవాబును ప్రశ్నించి యాపద్విషయములను దెలిసికొని తన చాక చక్యమునంతయు బ్రదర్శించి నేరమంతయు టిప్పునదేయని హైదరునకు బోధించెను. హైదరు కుమారునిమీద కోపము వహించెను. అదియె సమయమని తలచి టిప్పు స్త్రీలోలుడగు చున్నాడని గూడ పాపయ్య నవాబున కెఱుకపఱచెను. నవాబాగ్రహోయత్తచిత్తుడై నాటినుండి టిప్పుసుల్తాను రాచబాటలనుండి గుఱ్ఱపుబండిలో షికారునకు బోగూడదని గట్టి కట్టడి చేసెను.

౭

మీనాగ్రే సురక్షితముగ మదాసు చేరెను.

రిచ్చర్డు యెదురుగవచ్చి యామెకు స్వాగతమిచ్చి తియ్యని వలుకుల బలికెను. దుష్టహృదయుల నాల్కలయందా విధాత తేనియ నెందుకు నిచినాడో తెలియదు.

చెన్నపట్టణమున గ్లాకుటవును సందొకయింట రఖియాబేగము తాత్కాలికముగ వసించెను. అచ్చటికి రిచ్చర్డు మీనాగ్రేను గొనిపోయెను. రఖియాబేగ మత్యంతాదరముతో మీనాగ్రేకు స్వాగతమిచ్చెను. మీనాగ్రేను చూచినంతనే రఖియాబేగం యాశ్చర్యపోయెను. అట్టిసుందర శ్వేతాంగన యంతవరకును మదాసు రాజధానికి రానేలేదు. ఆమెనుచూచుచున్న కొలదియు రఖియాబేగము

నిజముగ నేడూళ్ళకు తాను వేగమగుట నిశ్చయమని నిశ్చయించుకొనెను.

పాపము మీనాగ్రేకు రిచ్చర్డు రఖియాబేగముల దుస్తంత్ర మేమాత్రమును దెలియదు, వారామెనెందుకు రప్పించినారో మీనాగ్రే యూహించనైన యూహించలేక పోయెను. కాని రఖియాబేగం రిచ్చర్డుల ధోరణియంతయు నామెకు వింతగ దోచసాగెను. మదార్రసు చేరి వారము రోజులయినకాలేదు. రఖియాబేగమన్న నొకవిధ మయిన ద్వేషభావ మంకురించెను. రిచ్చర్డుతో వీలయినప్పుడెల్ల మీనాగ్రే తానచ్చట నుండుట కిచ్చగించనట్లు వెలిబుచ్చసాగెను. కాని ప్రయోజన మిసుమంతయులేక పోయెను.

ఇట్లుండ రఖియాబేగం పరిచారికలలో నొక వృద్ధాంగనకు వారల కుతంత్రమంతయు తెలియును. ఆ వృద్ధాంగన మీనాగ్రే యమాయకత కామెమీద నెంతయు జాలినొంది రిచ్చర్డు రఖియాబేగములుచేయ బూనుకొన్న దుస్తంత్రమంతయు జెప్పివైచెను.

మొదట మీనాగ్రే యామాటలను విశ్వసింపజాలక పోయెను. సంఘటనా సూత్రములనెల్ల గుదిగ్రుచ్చి యాలోచించుకొనెను. రిచ్చర్డు రఖియాబేగముల ప్రయత్నమంతయు నిజమేనని యామెకు దోచెను.

మీనాగ్రే ఏకాంతముగ రిచ్చర్డునుజేరి వల వల నేడ్చుచు "మనోహరా! నీయందునిచిన విశ్వాసమున కిదియా ప్రతిఫలము! మన యిరువురి చిన్ననాటి మైత్రియు మన పరిస్పర ప్రేమయు నింతలో నిటులయినవా?........ ..నాతండ్రిని దలచుకొనుము. అతడు నీకొనర్చిన యుపకారము నొక్కసారి స్మరింపుము. ఆ దేవ సమానుడగు వాని కూతునా నీవిన్నిబాధల బడజేయ సమకట్టుట? ఇది

న్యాయమా నీకు? నేను కలనైన నీకపకారము దలచి యెఱుగనే!....
మన దేశమున నున్నప్పుడు నీవెటువంటి సన్మార్గుడవు! ఇక్కడకు
రాగనె యీ దుర్మార్గురాలి చేజిక్కి యిట్లయిపోతివా?........"అనుచు
కంటికి మింటికి నేకధారగ నేడ్వసాగెను.

రిచ్చర్డు హృదయ మొక్కసారిగ ద్రవించెను. తత్క్షణ
మున బెంగళూరు రాజ్యము పుట్టిపెట్టకన్న దుక్కవయ్యెను.

* * *

"లిథియా, సముద్రముల కావలనుండి నాకొఱకై ధైర్యము
జేసి వచ్చిన యువతిని—మినాగ్రేను—నేనే వివాహమాడెదను.
దీపునకిప్పుటకు వలనుపడదు. ఇది నీయిష్టము" అని రిచ్చర్డు
ఖండితముగ లిథియావేగమునకు జెప్పివైచెను.

"ఏమేమి? మినాను దీప్పనున్నాను కీయజాలవా......
ఆలోచించి మరియు మాట్లాడుము..... నీవిప్పు డెచ్చట నున్నావో
మఱచిపోయితివి గాబోలు. ఇది మదాసు మహానగరము. ....
నీ నిజనామధేయము మొదలయిన విషయముల బయటపెట్టిన నీగతి
యేమగునో నొక్కపర్యాయ మాలోచించుకొనుము. నీ విదివర కొన
ర్చిన హత్యకు నిన్నుబట్టుకొనుటకై లక్షలించియా కంపెనివారు
చేయుచున్న ప్రయత్నముల నింతలో మఱచిపోయితివా? నాగు
నాగు. ...వానిమ్ము. నిన్నిప్పుడే కంపెనీవారి కప్పగింతును!
అప్పుడేమి చేయుదువో చూతును." అని మఱమఱ లిథియాయాతని
వంక జూడసాగెను.

ఆ మందభాగ్యు డెక్కడలేని సిగ్గును మోమున దెచ్చి
పెట్టుకొని "లిథియా, మంచి భ్రాంతిపడితివి. నీ వేమందువో నని

హాస్యమున కట్టింటిని, ఈమాత్రము చనవుగూడ నాకులేదా?”
అనెను.

“ఇది హాస్యమునకు తరుణముకాదు. నీహ్రాద్గతము నాకు దెలియకపోలేదు....... ఇక నీమాటలను నేను నమ్మదానినుగాను. ఎటుబోయి యెటువచ్చునో నేనూహించలేకుండ నున్నాను....... మన మీవూరినుండి విడచుదనుక నీవు నాఖైదీవి” అని చెప్పి తన వారు లను వెంటనే రానాజ్ఞాపించి ఒకియాదేశము లిచ్చుట్టు కాళ్ళుచేతుల గట్టించి పడమైపు యొకగదిలో నునుచుట కాజ్ఞాపించెను.

౬

ఈస్టిండియా కంపెనీవారితో రాయబారముల నడపుటకు హైదరాలీ నవాబు పాపయ్యశాస్త్రిని మదరాసునకు బంపెను.

మదరాసులో ఇంగ్లీషు గవర్నరాతని సత్కారాదికముల నాహ్వా నించెను.

“ అమాత్యశేఖరా! మీదర్శనమునకు మేము ఎన్నాళ్లనుండు ష్టాంత రంగులమైతిమి. తమకు గౌరవమునే యిచ్చెదము.” అనెను గవర్నరు.

“ సంస్థానములయందలి యుద్యోగము కుశలము గగన కుసుమము. మా జీవితములు ప్రభువులానుమతి ననుసరించి యుండును. సేవావృత్తియనిన యెటువంటిదో సేవావృత్తిని సేవావృత్తి! మాకుశలమును ప్రశ్నించవలదు.” అని పాపయ్య శాస్త్రి పలికెను. ఈ మాటలకు గవర్నరు సాదమేదుకొనవాడ

వీక్షణముల పాపయ్యశర్మ నాలోకించి "మంత్రిచంద్రమా! అటు లైన మీరు కోరినవెల్ల నొసంగెదము. మీరలు మాసేవ యొన ర్తురా?" అని ప్రశ్నించెను.

"ఇందులకు మీరు ప్రశ్నించవలయునా?"

"అటులైన మీరలు మాకు బెంగళూరు, మైసూరు పట్టణ ముల బట్టుకొనుటకు సాయపడినచో మీకు మైసూరును గట్టబెట్టెదము. మేము బెంగళూరును గైకొందుము. ఇది సమ్మతమే యైనయెడల దయచేసి ఖరారునామా వ్రాసికొందము. సమ్మతమేనా?"

రాయబారమునకువచ్చి మైసూరు మంత్రివర్యుడు బ్రిటీషు వారికి మైసూరు రాజ్యమును కట్టబెట్టుట కుద్యుక్తుడయ్యెను.

ఇక ఖరారునామా వ్రాయుటకు కలమును కాగితమును దీయ బోవు చుండగ నొక శ్వేతయువకుడు సేవకులనుగూడ దోసిచివై చుచు సరభసమున నక్కడ ప్రత్యక్షమయ్యెను.

ఆయువకుని యుదంత మేమిని గవర్నరు ప్రశ్నించులోననే "అయ్యా ఎఖియాబేగమును నామె మీనాగ్రేయనునొక ఆంగ్ల యువ తిని జెఱబెట్టినది. ఆ యువతి యెప్పుడు యెట్లీ పట్టణము జేరగల్గెనో నాకు దెలియనే తెలియదు. ఆమె నాకీ యుత్తరమంపెను. ఆమె పడుబాధల నీయుత్తరము వెల్లడించును. చిత్తగింపుడు" అని గవర్నరుచేతిలో బెట్టెను.

ఈమాటలను సావధానముగ వినుచున్న పాపయ్యశర్మ గవర్నరునకు సైగజేసెను. వారుభయులును ఆవల గదిలోనికి బోయిరి.

"ఆ పిల్లను మీరు బంధవిముక్తురాలినిగ జేసినచో మన వ్యూహమంతయు జెడిపోవును. ఆ పిల్లను టిప్పుసుల్తానున కర్పిం

చిననేగాని రిచ్చర్డును టిప్పుసుల్తానును బెంగళూరున కభిషిక్తుని చేయడు. రిచ్చర్డు బెంగళూరు పట్టము కట్టుకొననిదే బెంగళూరు మన వశముగాదు. ఆ పిల్ల జోక్యము గల్పించుకొనకుడు." అని పాపయ్యశర్మ గవర్నరుకు సలహానిచ్చెను.

దూరదృష్టియు రాజ్యాభిలాషయుగల యా గవర్నరు రిఖియా బేగముసంగతి విచారించెదమని ఏవియో సాంత్వన వాక్యములజెప్పి వచ్చిన యా యాంగ్లేయుని బంపివైచెను.

ఇకను యథాక్రమముగ మద్రాసులోనున్న ఈస్టిండియా కంపెని గవర్నరు పాపయ్యశర్మతో ఖరారునామ వ్రాయించి పుచ్చుకొనెను.

౭

గవర్నరు చెంతకువచ్చి విఫలమనోరథుడై పోయిన శ్వేత యువకు డెవరోకాదు. అతనిపేరు హార్డురే. స్కాటులాండ్ దేశములో రిచ్చర్డుకు సహాధ్యాయి. నాడు మీనాగ్రేను వరించెను. కాని తిరస్కృతుడయ్యెను. ప్రేమ తిరస్కారముబొంది విరక్తుడై హిందూదేశమున వైద్యవృత్తి నవలంబించుటకు వచ్చెను.

మీనాగ్రే కావిషయము జ్ఞాపకమునకువచ్చి పరిచారికలను విచారించి యతనియునికి తెలిసికొని తనయుదంతము నంతయు తెలియజేయుచు నుత్తరము వ్రాసెను. ఆ యుత్తరము జేతబట్టుకొని గవర్నరువలన కార్యము సాధింపనెంచెను. కాని ఆశాభంగ మయ్యెను.

రఖియాబేగము సపరివారముగ తెల్లవారునప్పటికి మదార్సు విడచిపోవుసన్న వర్తమానము వచ్చెను. హార్టులే ప్రాణము తహ తహ లాడసాగెను.

హార్టులే కొక విషయము హఠాత్తుగ స్ఫురించెను. అతను మదార్సునందు వైద్యవృత్తి నారంభించిన రోజులలో శ్రీరంగ పట్ట ణమునుండి యొక మౌలవీ చికిత్సకై యతనియొద్దకు వచ్చెను. అతడు చికిత్సపొంది సంతుష్టాంతరంగుడై చాలధనమిచ్చెను. అంతియెకాదు. తనకు హైదరాలీ నవాబుతో నెంతయు స్నేహ మున్నటులను ఆ సమయము వచ్చినప్పుడు మైసూరు రాజ్యములో హార్టులేకు గొప్పపదవి నిప్పించునట్లు వాగ్దానము చేసిపోయెను.

హార్టులే వెంటనే యామౌల్వి విలాసమునువెదకి యావద్విష యమును సవిస్తరముగ నొక కమ్మవ్రాసి ముసల్మాన్ గుఱ్ఱపు రౌతులను బిలిపించి త్వరగ నాయుత్తరమును శ్రీరంగపట్టణములో నున్న యామౌల్వికిచ్చు నట్లేర్పాటుచేసెను.

* * *

బెంగళూరు నగరమున హైదరాలీనవాబు ఆరామమంతయు గుడారములతో నిండియుండెను. అందుకొన్ని గుడారములు పట్టు వస్త్రములతో మిలమిలలాడుచు నయనానందకరములుగ నున్నవి. ఆ పరివారమంతయు నెవరిదని శ్రీరంగపట్టణపు మౌల్వి విచారిం చెను. అదంతయు రఖియాబేగముదని వినెను.

మీనాగ్రేకూడ నా పట కుటీరములయందే యుండునని మౌలి తనలో నిశ్చయించుకొని రహస్యముగ విచారించెను. ఆమెయు నందే కలదని తెలియవచ్చెను.

విచారచేతస్కుడై మౌలవీ రాజబాటను పోవుచుండెను.

అతడట్లు కొలదిదూరము బోవునప్పటికి చెవులు చిల్లులు పడునట్లు ఫిరంగులు మోగసాగెను. ముందునకు పరికించగ కొందఱుభటులు యుచితవేషధారులయి బల్లెముల జేతపుచ్చికొని అశ్వముల నధిరోహించి వాటిడెక్కల తాకుడుకురేగిన ధూళి నభోభాగమునకు లేచుచుండ నాదెసవచ్చుటను గాంచెను.

ఆ పరివారము చివరను వందిమాగధులు తన బిరుదులు గానముసేయుచుండ పరివారము తన్నుచుట్టు ముట్టిగొలుచుచుండ శ్వేతాతపత్ర పత్రము సేవకుడు బట్టుకొనుచుండ భోగపు టిల్లాండ్రు సవిలాసము నృత్యము చేయుచుండ మేళతాళములు భూసనభోంతరాళముల మిుట్టుచుండ మత్తగజము నధిరోహించి టిప్పుసుల్తాను వచ్చుచుండెను. ఆయూరేగింపు రిఖియాబేగము గుడారము వైపునకు బోవుచుల తిరిగి రాసాగెను.

మరియొక మత్తగజముమీద రిచ్చర్డును గూరుచుండబెట్టి యొకయూరేగింపు పట్టణమువైపునకు బోయెను.

టిప్పుసుల్తాను యూరేగింపుతో రాచనగరుజేరగనే మినాగ్రేసు తన జనానాలో బ్రవేశపెట్టుమని ఖొజ్జాల నాజ్ఞాపించెను.

రాజసభ యప్పటికే సమావేశమయ్యెను, ఆ సమావేశమున టిప్పుసుల్తాను ప్రవేశించి ''సభాసదులారా! మనసేనలో కొంతకాలము నుండియు కెప్టెనుగ పనిచేయుచున్న రిచ్చర్డును యీ బెంగళూరు రాష్ట్రమునకు గవర్నరుగ నియమించబోవు చున్నాడను. అతడు మాకు కడుంగడు విశ్వాసపాత్రుడు.''........

ఇంకను టిప్పుసుల్తానువాక్యము పూర్తిచేయలేదు. ఆసభలో నొక మూలనుంచి మేఘగంభీర నిస్వనముతో '' కాంతా కనకముల

వర్జింపుము. దాసగాని నీకు స్వర్గమున స్థానములేదు.” యను వాక్యములు వినవచ్చెను.

సభాసదులందఱాశ్చర్య చకితులైరి. అందఱి దృష్టులాక్షణ మావంక బాఱినవి.

“ఎవడాతుంటరి?” యని టిప్పుసుల్తాను సింహగర్జనము చేసెను.

రక్షకభటు లందాఱావంకకు పరుగెత్తిరి.

మౌలవీ తన మౌలవీవేషమును దీసివైచుచు సింహాసనము పైపునకు గంభీరముగ నడచి వచ్చుచుండెను.

అతడెవరోకాదు; హైదరాలీ నవాబే!

తోడ్తోడనె నవాబురాకను సూచించు పెద్దఢంకి మ్రోగెను.

హైదరాలీ నవాబుకు ‘జై’ యను జయజయ ధ్వానములు దిక్కులు పిక్కటిల్లినవి.

టిప్పుసుల్తాను వినమ్రవదనము తండ్రి పార్శ్వమున మంద గమనముతో నడచుచుండెను.

హైదరాలీ నవాబు వేదికనెక్కి “ఏది రిచ్చర్డు?” అని ప్రశ్నించెను.

“మత్తగజముమీద నూరేగుచు వచ్చుచున్నాడు.” ప్రత్యుత్తరము వచ్చెను,

“సభాసదులారా! కొమరుడు అమాయకుడు. చిన్నవాడు. లోకజ్ఞానమింకను వలసినంత వానికిలేదు......రిచ్చర్డును బహూకరించు విషయమున నాకొమరుడేమి లోపముజేయునోయని నేనే స్వయముగ నరుదెంచితిని.

........అమాత్యశేఖరా!........పాపయ్యాశర్మ మదార్సుకు మాపక్షమున రాయబారము వహించి నిర్వహించిన వ్యవహారమునకు తతడుగూడ బహుమానము మావలన పొందవలసి యున్నాడు.....''

ఇంకను హైదరాలీ ఉపన్యాసము ముగించలేదు. రిచ్చర్డు గంధగజేంద్రముమీద నచ్చటి కరుదెంచెను.

హైదరాలీకండ్ల నిప్పులు రాలసాగెను. భూమియంతయు నాతని క్రోధానల జ్వాలకు భగభగ మండిపోవు చున్నట్లయ్యెను. అతడు మెయిగెత్తి మావటివానితో "రిచ్చర్డు ఏనుగుమీదినుండి దిగుటకు వీలులేదు. ఆ ఏనుగు తొండముతో క్రిందికి పడలాగించి ఎంతదూరమతనిని ఏనుగు తొండముతో విసరివేయగలదో అంత దూరమున బారవేయునట్లు చేయుము" అని యాజ్ఞాపించెను.

సేవకులవంకజూచి ''రఖియాబేగము కడకుబోయి లక్షణమే దాని తలగొరిగించి గాడిదపై నూరేగింపుడు'' అనెను.

పరివారము వంకజూచి ''ఇక పాపయ్యాశర్మ మాత్రము మిగిలినాడు....... పాపయ్యా! నిన్నెట్లు బహూకరింపవలయునో నీవే కోరుకొమ్ము" అనెను.

పాపయ్యాశర్మ వినమ్రోయి ''దేవర చిత్తము" అనెను.

"అట్లయిన వెంటనే యాతనిని ఫిరంగియెదుట నిలుపుండ బెట్టి కాల్చివేయుడు........''

"పూజ్యులగు సభాసదులారా! నేటి నాయాజ్ఞలకు మీరాశ్చర్యాన్వితులైనట్లు దోచెడిని........వీరు ముగ్గురు మనదేశమునకు ద్రోహులు. మనదేశమును మనలను యింగ్లీషువారి కర్పింప నెంచిన ప్రబుద్ధులు.

ఈ రిచ్చర్డు నాతనయుని తప్పుడు దోవల మరలింప యత్నించుటయేగాక బెంగళూరు గవర్నరుపదవి సంపాదించి మనదేశమును తనదేశీయులకు గట్టబెట్ట సంకల్పించినాడు.

రజియాబేగమునుగూర్చి బహిరంగముగ నీనిండోలగమున జెప్పుటకు నాకు సిగ్గగుచున్నది.

వీరలలో అతిదుష్టుడు పాపయ్యాశర్మ. వీనిని నేనత్యంతాదరమున జూచుచుంటిని,

మనగూఢచారులు ఈస్టిండియా కంపెని గవర్నరులయొద్దలేరని యీతని యభిప్రాయము. కావుననే మనరాజ్యముమీదకు యింగ్లీషువారు వారమురోజులలో దండెత్తి వచ్చునేర్పాట్లన్నియు నిన్నటి దినము మద్రాసు నగరమున గవర్నరుతో జేసికొని వచ్చెను. పాపము పిల్లి పాలుత్రాగుచు తన్నెవరు పరికింప కుండుటకు కండ్లు మూసుకొనును.

రిచ్చర్డు—పాపయ్యాశర్మల మరణముతో మనరాజ్యము సుస్థిరముగ నుండగలదు?....ఇప్పటికే చాలపొద్దు పోయినది. కావున యీ సభను విరమించు చున్నారము. అని చెప్పెను.

హైదరు నవాబుకు 'జై' యను జయ జయారావములు మిన్నున కంటెను.

* * *

మొదట మినాగ్రేను హార్టులే ప్రేమించెను. ఆనాడు యౌవనోద్రేకములో నాతనిని తిరస్కరించెను. ఈ నాడురాత్రి హార్టులే బెంగళూరుకురాగనె తనను స్వీకరించుమని యతిదీనముగ వేడుకొనెను.

హైదరాలీ సముఖమున నారాత్రియే హార్టులే మినాగ్రేల వివాహము కడువైభవముగ జరిగెను.